

2లో

ఏపీలో ఈ జిల్లాలకు మరో 4 రోజులు భారీ వర్షసూచన


Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక



విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749

7013007309



ప్రచురణ : కర్నూలు సంపుటి : 03 సంచిక : 40 , పేజిలు : 08, వెల రూ. 4 రూ/ మంగళవారం 02 - 09 - 2025


## మోదీతో జెలెన్స్కీ టెలిఫోన్ సంభాషణ

ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ

ఉక్రెయిన్‌లోని తాజా పరిణామాలపై ఇరు నేతల మధ్య చర్చలు

తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా చూడాలని విజ్ఞప్తి



ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పేందుకు భారత్ తన వంతు పాత్ర పోషించాలని ఆ దేశ అధ్యక్షుడు జెలెన్స్కీ కోరారు. తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా చూడాలని, షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో రష్యాకు గట్టి సంకేతాలు పంపాలని ఆయన ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో

## అమెరికన్ బ్రాండ్ టాయిలెట్‌లో ఉంది.. యూఎస్ కీలక నేత సెటైర్లు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌ల విషయంలో స్వదేశం నుంచే తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌ల విషయంలో స్వదేశం నుంచే తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. మిగతా 2లో

## రేవంత్ రెడ్డి... పెన్షన్ పెంచుతావా...రాజీనామా చేస్తావా ?



- పెన్షన్ పెంచుతామని మాయమాటలు చెప్పి.. గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు వారి సమస్యలపై మాట్లాడకపోవడం బాధాకరమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ...రేవంత్ రెడ్డి సర్కారుపై విమర్శలు గుప్పించారు.
- ఖమ్మం జిల్లా, కల్లూరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన పెన్షన్ దారుల సన్నాహాక సదస్సులో ఆయన... రేవంత్ రెడ్డి పై నిప్పులు చెరిగారు.

పెన్షన్ పెంచుతామని మాయమాటలు చెప్పి.. గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు వారి సమస్యలపై మాట్లాడకపోవడం బాధాకరమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ...రేవంత్ రెడ్డి సర్కారుపై విమర్శలు గుప్పించారు. మిగతా 2లో

## కేరళను చూస్తే అసూయ కలుగుతోంది

కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

కేరళలోని అలెప్పీలో కేసీ వేణుగోపాల్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

కేసీ వేణుగోపాల్ ఎల్లప్పుడూ పేదల పట్ల, అణగారిన వర్గాల కోసం పోరాడుతూనే ఉన్నారని ప్రశంసించారు.

అణిచివేతకు, అన్యాయానికి గురవుతున్న బాధితుల తరపున గొంతుకగా నిలుస్తున్నారని అన్నారు.

ఆయన కేరళ రాష్ట్రానికే కాకుండా యావత్ దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, ప్రత్యేకించి మహిళలు, పిల్లల న్యాయం కోసం, వారి అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు.

2006లో వేణుగోపాల్ ప్రారంభించిన పొంథువల్ (ఎంపీ) మెరిట్ అవార్డులకు దేశంలోనే చాలా ప్రత్యేకత ఉంది.

10వ తరగతి, 12వ తరగతి విద్యార్థినీ విద్యార్థుల్లో అత్యుత్తమ ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడానికి, వారిలో ఒక స్ఫూర్తిని నింపడానికి ఈ మెరిట్ అవార్డులు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు.'


'ఈ ఏడాది వందశాతం ఫలితాలను సాధించిన 150 పాఠశాలల్లో దాదాపు 3,500 లకుపైగా ప్రతిభ కలిగిన విద్యార్థులకు అవార్డులు అందిస్తున్నారు.

విద్య అనేది మనకు లభించిన ఒక గొప్ప బహుమతి.

విద్య అన్నది ఒక గొప్ప ఆయుధం.

'తెలంగాణలో కూడా విద్యాభివృద్ధికి పెద్ద ఎత్తున దృష్టి సారించాం

1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యం



10వ తరగతి, 12వ తరగతి విద్యార్థినీ విద్యార్థుల్లో అత్యుత్తమ ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడానికి, వారిలో ఒక స్ఫూర్తిని నింపడానికి ఈ మెరిట్ అవార్డులు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు.

కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేరళలోని అలెప్పీలో కేసీ వేణుగోపాల్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీ వేణుగోపాల్ ఎల్లప్పుడూ పేదల పట్ల, అణగారిన వర్గాల కోసం పోరాడుతూనే ఉన్నారని ప్రశంసించారు. మిగతా 2లో

## సిర్పూర్ కాగజ్‌నగర్, మంచిర్యాల స్టేషన్లలో వందే భారత్ హాల్టింగ్

అప్పుడే జూబ్లీహిల్స్ ఎన్నికలకు వెళ్లాలి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

ఆయన మీడియాతో మాట్లాడుతూ..

బీఆర్ఎస్ తరహాలోనే రేవంత్ రెడ్డి పాలన సాగుతోందన్నారు.

అక్టోబర్ లేదా నవంబర్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగనుందని చెప్పారు.



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తరహాలోనే రేవంత్ రెడ్డి పాలన సాగుతోందన్నారు.అక్టోబర్ లేదా నవంబర్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగనుందని చెప్పారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.. తప్పకుండా బీజేపీకే అవకాశం ఇవ్వాలని చూస్తున్నారని అన్నారు. బీసీల ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు లేదని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేశాకే జూబ్లీహిల్స్ ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మిగతా 2లో

ఏపీ

## సెప్టెంబరు 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు



- తిరుపతిలో సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.
- ఈ మేరకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఈ వివరాలు వెల్లడించారు.

నర్సీపట్నం: తిరుపతిలో సెప్టెంబరు 14, 15 తేదీల్లో మిగతా 2లో

## నీచ రాజకీయాలు.. వైసీపీ డీఎన్‌ఏ!

మీ రాజకీయ జీవితం ఎప్పుడో ముగిసిపోయింది..

వారు శాంతి భద్రతల గురించి మాట్లాడడం హాస్యాస్పదం

కీలక వ్యాఖ్యలు చేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్?

వైసీపీ నేతల డీఎన్‌ఏలోనే హత్య రాజకీయాలు ఉన్నాయని ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనిగాని సత్యప్రసాద్ హాట్ కాంమెంట్స్ చేశారు



వైసీపీ నేతల డీఎన్‌ఏలోనే హత్య రాజకీయాలు ఉన్నాయని ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనిగాని సత్యప్రసాద్ హాట్ కాంమెంట్స్ చేశారు.బాబాయ్ ని హత్య చేసి అధికారంలోకి వచ్చిన మీకు హత్య రాజకీయాల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఈ రోజు ఆయన ఒక ట్వీట్?లో వైసీపీ ఫైర్?అయ్యారు. వైసీపీ నేతలు శాంతిభద్రతల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మిగతా 2లో

## చంద్రబాబు పెద్ద క్రెడిట్ చోర్..

పోలవరం పనుల్లో తీవ్ర లోపాలున్నాయి

కుప్పానికి నీళ్లిచ్చింది జగన్... చంద్రబాబు క్రెడిట్ కొట్టేయాలనుకుంటున్నారు: అంబటి రాంబాబు

డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి చంద్రబాబే కారణమని ఆరోపణ

కమీషన్ల కోసమే చంద్రబాబు ఆరాటపడుతున్నారని విమర్శ



చంద్రబాబు పెద్ద క్రెడిట్ చోర్ అని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పనిచేసేది ఒకరు అయితే క్రెడిట్ పొందేది ఒకరని విమర్శించారు. మిగతా 2లో

## టీడీపీ అంతర్జాతీయ పార్టీ, జనసేన జాతీయ పార్టీ



- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్‌పై మాజీ మంత్రి పేర్ని నాని సెటైరికల్ కామెంట్స్ చేశారు.
- టీడీపీ అంతర్జాతీయ పార్టీ, జనసేన జాతీయ పార్టీ అని ఎద్దేవా చేశారు.

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్‌పై మాజీ మంత్రి పేర్ని నాని మిగతా 2లో

## 'ఇక లాభం లేదు.. నేనే రంగంలోకి దిగుతా'

విశాఖ వేదికగా జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన సేనతో సేనాని సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

150 మందితో మొదలైన జనసేన ప్రయాణం.. నేడు 12 లక్షల క్రియాశీల కార్యకర్తల స్థాయికి చేరిందని అన్నారు.

కార్యకర్తలు మాట్లాడితే వినాలని అందరినీ ఇక్కడకు పిలిచామని చెప్పుకొచ్చారు.

జనసేన పార్టీ పెట్టినప్పుడు ఉన్న విధానాలు, సిద్ధాంతాలు ఇప్పటికీ ఉన్నాయని అన్నారు.

పేదల కోసం, యువత కోసం, రైతుల కోసం, మహిళల కోసం, రాష్ట్ర అభివృద్ధి, దేశ అభివృద్ధి కోసం పెట్టిన పార్టీ అని అన్నారు

ఇక మీదట పార్టీని స్వయంగా తానే ఆఫీస్ నుంచి మానిటర్ చేస్తానని అన్నారు.

ఒకరోజు మన పార్టీ గురించి దేశమంతా మాట్లాడుకోవాలని పార్టీ పెట్టే ముందు కలలు కన్నాను.. నిజంగానే ఆ స్థాయికి మనం వెళ్లామని చెప్పారు.

ఒక్క ఓటమితో చాలా మంది పిట్టల్లా మారిపోతారు.. అయినా మనం పారిపోలేదు. తట్టుకున్నాం.

మీరు టెన్షన్ పడకండి.. నేను మాట్లాడుతా'...

జనసేన కుటుంబం కోసం పెట్టిన పార్టీ కాదు

సినిమా నటుల్లోనూ రగిలే అగ్నిగుండాలు ఉంటాయి

విశాఖ వేదికగా జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన సేనతో సేనాని సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 150 మందితో మొదలైన జనసేన ప్రయాణం.. మిగతా 2లో

"కులం, కుటుంబం, రాష్ట్రం, ప్రాంతం కోసం పెట్టిన పార్టీ కాదు మనది. ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యలు పరిష్కరించాం. ఏజెన్సీలో డోలీ మోతలు చూసి నా హృదయం ద్రవించింది. ప్రజల కష్టాలు పరిష్కరించినప్పుడు నా నిర్ణయం సరైందే అనిపించింది.




## అత్యధిక సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్రం ఏపీనే



- అత్యధిక సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్రం ఏపీనే అని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.
- వైకాపా హయాంలో ఒక్క కంపెనీ కూడా రాష్ట్రానికి రాలేదన్నారు.
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చొరవతో త్వరలో భారీగా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. మిగతా 2లో

## మోదీతో జెలెన్‌స్కీ టెలిఫోన్ సంభాషణ

ఇరువురు నేతలు ఫోన్‌లో సంభాషించారు. నెల రోజుల వ్యవధిలో మోదీ, జెలెన్‌స్కీ మాట్లాడుకోవడం ఇది రెండోసారి కావడం గమనార్హం.ఈ సంభాషణ సందర్భంగా, ఉక్రెయిన్‌లోని తాజా పరిస్థితులు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇతర యూరప్ నేతలతో తాను జరిపిన చర్చల వివరాలను జెలెన్‌స్కీ ప్రధానికి వివరించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) ఒక ప్రకటనలో తెలిపింది. దీనిపై స్పందించిన ప్రధాని మోదీ, ఈ సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని భారత్ స్థిరంగా విశ్వసిస్తోందని పునరుద్ఘాటించారు. శాంతిని నెలకొల్పేందుకు చేసే అన్ని ప్రయత్నాలకు తమ మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా నేతలు చర్చించుకున్నారు.ఈ సంభాషణ అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "మా నగరాలపై నిరంతరం దాడులు జరుగుతున్నప్పుడు శాంతి గురించి అర్థవంతంగా మాట్లాడటం అసాధ్యం. తక్షణమే కాల్పుల విరమణ జరగాలి. ఈ యుద్ధానికి ముగింపు ఇక్కడి నుంచే ప్రారంభం కావాలి" అని ఆయన పేర్కొన్నారు. ఎస్‌సీవో సదస్సులో భారత్ ఈ విషయాన్ని రష్యా, ఇతర దేశాల దృష్టికి తీసుకెళ్లి సరైన సంకేతాలు పంపగలదని తాము ఆశిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ప్రధాని మోదీని వ్యక్తిగతంగా కలుస్తానని ఆశిస్తున్నట్లు కూడా ఆయన వెల్లడించారు.ప్రస్తుతం ప్రధాని మోదీ ఎస్‌సీవో సదస్సు కోసం చైనాలోని టియాంజిన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సదస్సు వేదికగా ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఈ భేటీకి ముందు జెలెన్‌స్కీ ఫోన్ చేసి ఈ విజ్ఞప్తి చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## అమెరికన్ బ్రాండ్ టాయిలెట్‌లో ఉంది.. యూఎస్ కీలక నేత సెటైర్లు

ట్రంప్ చర్యలను ఇప్పటికే పలువురు నేతలు తప్పుపట్టగా.. తాజాగా ఆ లిస్టులో అమెరికా జాతీయ మాజీ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్ కూడా చేరిపోయారు. ట్రంప్ సుంకాల నిర్ణయాల కారణంగా.. ప్రపంచవ్యాప్తంగా అమెరికన్ బ్రాండ్ టాయిలెట్‌లో ఉంది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.అమెరికా జాతీయ మాజీ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్ తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. అధ్యక్షుడు ట్రంప్ చర్యలు అమెరికాకు తీరని నష్టం కలిగిస్తోంది. మిత్ర దేశాలతో సహా ప్రపంచంలోని అనేక దేశాలు ఇప్పుడు అమెరికాకు భాగస్వామిగా ఉండేందుకు ఇష్టపడటం లేదు. పలు దేశాలు అమెరికాను తమకు విఘాతం కలిగించే దేశంగా చూస్తున్నారు. ట్రంప్ చర్యలు చైనాకు అనుకూలంగా మారుతున్నాయి. ఇప్పటికే అనేక దేశాలు చైనా వైపు చూస్తున్నాయి. ట్రంప్ తప్పుల కారణంగా భారత్ కూడా చైనా వైపు చూస్తోంది.అమెరికాకు మిత్ర దేశమైన భారత్‌పై పెద్ద మొత్తంలో సుంకాలు విధించడంతో.. ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాలు దెబ్బతిన్నాయి. దీంతో, భారత్.. బీజింగ్‌తో భాగస్వామ్యం బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తోంది. ఇ?ప్పుడు ప్రపంచవ్యాప్తంగా అమెరికన్ బ్రాండ్ టాయిలెట్‌లో ఉంది. భారత్‌పై ట్రంప్ భారీ వాణిజ్య దాడి చేశారు. అమెరికాకు వ్యతిరేకంగా ఢిల్లీ ఇప్పుడు చైనాతో కలవాలని చూస్తోంది అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇక, రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో.. భారత్‌పై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

## రేవంత్ రెడ్డి... పెన్షన్ పెంచుతావా...రాజీనామా చేస్తావా ?

ఖమ్మం జిల్లా, కల్లూరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన పెన్షన్ దారుల సన్నాహక సదస్సులో ఆయన... రేవంత్ రెడ్డి పై నిప్పులు చెరిగారు. 65 లక్షల మంది పెన్షన్ దారుల సమస్యలు మీకు పట్టవా అంటూ రేవంత్ రెడ్డి సర్కారును నిలదీశారు.ప్రపంచంలో ఏ దేశంలో కూడా ఉచితంగా గుండె ఆపరేషన్లు జరిపించే ఆరోగ్యశ్రీ పథకం ఎక్కడా లేదని అన్నారు. కులాలకు, మతాలకు సంబంధం లేకుండా పేద బిడ్డలకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచితంగా గుండె ఆపరేషన్లు జరిపించే రాష్ట్రాలు కేవలం తెలుగు రాష్ట్రాలే అని అందుకు కారణం ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 4వేల రూపాయలకు పెన్షన్ పెంచుతానని రేవంత్ రెడ్డి మాట ఇచ్చి నేటి వరకు అది నెరవేర్చలేదని దుయ్యబట్టారు. 2024 ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు 4 వేలు ,వికలాంగులకు 6 వేలు నూరు శాతం అంగవైకల్యం కలిగిన వాళ్లకి 15 వేల పెన్షన్ ఇస్తున్నాడని గుర్తు చేశారు.పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలనే డిమాండ్ తో జులై 15 నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సన్నాహ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కారుమంచి వెంకటేశ్వర్లు, జాతీయ మహిళా నాయకురాలు సామినేని భవాని చౌదరి, నాయకులు మాగంటి వెంకటేశ్వర్లు, సీతారెడ్డి, కొరకొప్పుల రాణి, కంచిపోగులక్ష్మి, గొల్లమందల ముత్తారావు ,దారెల్లి వెంకటేశ్వరరావు, నల్లగట్ల కోటేశ్వరరావు, నల్లగట్ల వేణు, యంగల వెంకటేశ్వర్లు, యంగల పెంటయ్య,ఖమ్మంపాటి పుల్లారావు, ఆదూరి కిరణ్, ఖమ్మంపాటి బాబురావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, బొక్క వెంకటేశ్వర్లు, ఇనుపలూరి వెంకటేశ్వర్లు, నందిగం ప్రసాద్, మాగంటి శ్రీనివాస్, నామా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..

## సెప్టెంబరు 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.ఈ మేరకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఈ వివరాలు వెల్లడించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు పేర్కొన్నారు సెప్టెంబరు 14, 15 తేదీల్లో తిరుపతిలో మహిళా పార్లమెంటేరియన్ల సమావేశం నిర్వహిస్తున్నట్టు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి 300 మంది మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమావేశానికి హాజరవుతారన్నారు.

## టీడీపీ అంతర్జాతీయ పార్టీ, జనసేన జాతీయ పార్టీ

సెటైరికల్ కామెంట్స్ చేశారు. టీడీపీ అంతర్జాతీయ పార్టీ, జనసేన జాతీయ పార్టీ అని ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో ఎన్నిక్లలో? సుగాలి ప్రీతి పేరును పవన్ రాజకీయంగా వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుగాలి ప్రీతి కుటుంబానికి వైఎస్ జగన్ సాయం చేస్తే అది కూడా పవన్ తన ఖాతాలో వేసుకోవాలని చూస్తున్నారు అంటూ ఘాటు విమర్శలు చేశారు.మాజీ మంత్రి పేర్ని నాని తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..'జనసేనకు ఐడియాలజీ అనేది ఉందా?. జనసేన ఐడియాలజీ అంటే లెఫ్టిజం, రైటిజం, సెంట్రలిమా!. జనసేన సిద్ధాంతం అర్థం కాక ఆ పార్టీ నేతలే సతమతమవుతున్నారు. సుగాలి ప్రీతి కుటుంబానికి వైఎస్ జగన్ న్యాయం చేశారు. పవన్ ఎన్నిక్లలో? సుగాలి ప్రీతి పేరును రాజకీయంగా వాడుకున్నారు. చంద్రబాబు హయాంలోనే సుగాలి ప్రీతి నిందితులకు బెయిల్ వచ్చింది. సుగాలి ప్రీతి కుటుంబానికి వైఎస్ జగన్ సాయం చేశారు.ప్రీతి తల్లిదండ్రులకు వైఎస్ జగన్ భూమి, ఇల్లు, ఉద్యోగాలు ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో సుగాలి ప్రీతి గురించి పవన్ కేకలు వేస్తూ మాట్లాడారు. ప్రీతి కేసును సీబీఐని అప్పగించాలని పవన్ ఎందుకు ఒత్తిడి చేయడం లేదు. గత చంద్రబాబు ప్రభుత్వంలోనే నిందితులు అరెస్ట్ అయ్యి బెయిల్‌పై బయటకు వచ్చారు.

## అత్యధిక సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్రం ఏపీనే

తెనాలి: అత్యధిక సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్రం ఏపీనే అని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం నందివెలుగులో స్మార్ట్ రేషన్ కార్డులను రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. వైకాపా హయాంలో ఒక్క కంపెనీ కూడా రాష్ట్రానికి రాలేదన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చొరవతో త్వరలో భారీగా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు.రేషన్ దుకాణాల్లో రాగులు, నూనె, కందిపప్పు అందిస్తాం: నాదెండ్లరేషన్ దుకాణాల్లో రాగులు, నూనె, గోధుమ పిండి, కందిపప్పు అందిస్తామని నాదెండ్ల మనోహర్ అన్నారు. నెలంతా రేషన్ అందుబాటులో ఉండేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం చేపట్టే విప్లవాత్మక నిర్ణయాలు పేదల సంక్షేమం కోసమే అని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు చేస్తున్నట్లు వివరించారు. దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ రేషన్ కార్డులను అమలు చేయడం గర్వకారణమన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. రూ.4 వేల పెన్షన్, తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు, అన్నదాత సుఖీభవ ద్వారా రూ.3,175 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. అమరావతి, పోలవరం పనులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఎన్నికల ముందు నందివెలుగు గ్రామానికి రావడానికి రోడ్లు అధ్వానంగా ఉండేవని, ఇప్పుడు తాము వేసిన రోడ్లతో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.

## ఏపీలో ఈ జిల్లాలకు మరో 4 రోజులు భారీ వర్షసూచన

పశ్చిమ బెంగాల్ - ఒడిశా తీరాలకు ఆనుకుని వాయువ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు.ఇది మంగళవారం కు అల్పపీడనంగా మారే అవకాశం ఉన్నట్లు తెలిపారు. దీని ప్రభావంతో ఏపీలో నేటి నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకూ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు.నేడు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే కోనసీమ, తూ.గో, ప. గో, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి-మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు.

# కేరళను చూస్తే అసూయ కలుగుతోంది

అణిచివేతకు, అన్యాయానికి గురవుతున్న బాధితుల తరపున గొంతుకగా నిలుస్తున్నారని అన్నారు. ఆయన కేరళ రాష్ట్రానికే కాకుండా యావత్ దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, ప్రత్యేకించి మహిళలు, పిల్లల న్యాయం కోసం, వారి అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. 2006లో వేణుగోపాల్ ప్రారంభించిన పొంథువల్ (ఎంపీ) మెరిట్ అవార్డులకు దేశంలోనే చాలా ప్రత్యేకత ఉంది. 10వ తరగతి, 12వ తరగతి విద్యార్థినీ విద్యార్థుల్లో అత్యుత్తమ ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడానికి, వారిలో ఒక స్ఫూర్తిని నింపడానికి ఈ మెరిట్ అవార్డులు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు.'ఈ ఏడాది వందశాతం ఫలితాలను సాధించిన 150 పాఠశాలల్లో దాదాపు 3,500 లకుపైగా ప్రతిభ కలిగిన విద్యార్థులకు అవార్డులు అందిస్తున్నారు. దేశంలో విద్యకు, కేరళ రాష్ట్రానికి బలమైన సంబంధం ఉంది. దేశంలో వందశాతం అక్షరాస్యత సాధించిన తొలి రాష్ట్రం కేరళ. ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్న వయోజన విద్యా కార్యక్రమం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. కేరళ రాష్ట్రంలో విద్యా రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. 10వ, 12వ తరగతి తర్వాత.. సున్నా శాతం డ్రాప్ అవుట్స్ సాధించడమంటే అందులో ఆశ్చర్యమేమీ ఉండదు. విద్య అనేది మనకు లభించిన ఒక గొప్ప బహుమతి. విద్య అన్నది ఒక గొప్ప ఆయుధం. అదే అందరికీ గొప్ప శక్తి.. అని నేను చాలా బలంగా విశ్వసిస్తా. అలాంటి విద్యకు ప్రాధాన్యతనిస్తున్న దైవ భూమి కేరళ. అందుకే అందరితో పాటు నాకు కూడా కేరళను చూస్తే అసూయగా ఉంది' అని రేవంత్ రెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు.'తెలంగాణలో కూడా విద్యాభివృద్ధికి పెద్ద ఎత్తున దృష్టి సారించాం. విద్యకున్న ప్రాధాన్యత గురించి నేను ప్రతి సందర్భంలోనూ ప్రజలకు చెబుతున్నా. ప్రభుత్వం చేసే సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు ఏది చేసినా విద్య మనకు అత్యంత ప్రాధాన్యత కలిగింది. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగాపెట్టుకున్నాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిదేందుకు కృషి చేస్తున్నాం. తెలంగాణలో పేదలకు నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పించాం. కేవలం 55 రోజుల్లో 11055 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశాం. వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించబోతున్నాం. ఒక్కో స్కూల్‌కు రూ.200 కోట్లు ఖర్చుతో 25 ఎకరాల్లో నిర్మించబోతున్నాం. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పించినట్లు రేవంత్ రెడ్డి చెప్పారు.త్వరలో కేరళ రాష్ట్రానికి ఎన్నికలు రాబోతున్నాయి. 2026లో జరిగే ఎన్నికలు కేవ కేరళ అసెంబ్లీ ఎన్నికలుగా భావించకండి. అవి 2029లో దేశ భవిష్యత్తుని నిర్ణయించే ఎన్నికలు అవుతాయి. దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి రాజీవ్ గాంధీ ఓటు హక్కు కల్పించారు. అదే బీజేపీ నాయకుడు నరేంద్ర మోడీ పౌరుల నుంచి ఓటు హక్కును కొల్లగొడుతున్నారు. 2029లో జరగబోయే లోక్ సభ ఎన్నికలు ఈ రెండు శక్తుల మధ్య జరగబోతున్నాయి. దేశంలోని యువత ఈ తేడాను గమనించాలని పిలుపునిచ్చారు.కమ్యూనిజం అంటే లైబ్రరీలో చదువుకునే పుస్తకం కాదు.. ప్రజల పక్షాన పోరాడే చైతన్యం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.కమ్యూనిస్టు సిద్ధాంతం ఇంకా పెరగాలి, ఆలోచనా పరిధి కూడా మారాలని అభిప్రాయపడ్డారు. శనివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతీలో ఏర్పాటు చేసిన సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా దానికి కమ్యూనిస్టులే కారణం అని అన్నారు. కమ్యూనిస్టులు అంటేనే ప్రతిపక్షం అని చెప్పుకొచ్చారు. వారి కంటే గొప్పగా ఆ పాత్రను ఇంకెవరూ పోషించలేరని అన్నారు. కొందరు రాజ్యాంగాన్ని, ఎన్నికల సంఘాన్ని మార్చాలని కుట్ర చేస్తున్నారు. బిహార్‌లో ఐదు లక్షల ఓట్లు మాయమయ్యాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో విపక్షాలు అన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉంది అని కోరారు.నమ్మిన సిద్ధాంతం కోసం మా పాలమూరు బిడ్డ సురవరం సుధాకర్ రెడ్డి కడదాకా పోరాటం చేశారని కొనియాడారు. విద్యార్థి ఉద్యమాల నుంచి పార్లమెంట్ సభ్యుడిగా ఎదిగారని అన్నారు. దాదాపు 65 సంవత్సరాలు ఎర్రజెండా నీడనే ఉన్నారని చెప్పారు. సామాజిక చైతన్యం ఉన్న నాయకుడు అని అన్నారు. పేదల జీవితాల్లో మార్పు రావాలని నిరంతరం శ్రమించారని గుర్తుచేశారు.

# 'ఇక లాభం లేదు.. నేనే రంగంలోకి దిగుతా'

నేడు 12 లక్షల క్రియాశీల కార్యకర్తల స్థాయికి చేరిందని అన్నారు. కార్యకర్తలు మాట్లాడితే వినాలని అందరినీ ఇక్కడకు పిలిచామని చెప్పుకొచ్చారు. జనసేన పార్టీ పెట్టినప్పుడు ఉన్న విధానాలు, సిద్ధాంతాలు ఇప్పటికీ ఉన్నాయని అన్నారు.జనసేన కుటుంబం కోసం పెట్టిన పార్టీ కాదని చెప్పారు. పేదల కోసం, యువత కోసం, రైతుల కోసం, మహిళల కోసం, రాష్ట్ర అభివృద్ధి, దేశ అభివృద్ధి కోసం పెట్టిన పార్టీ అని అన్నారు. ఒకరోజు మన పార్టీ గురించి దేశమంతా మాట్లాడుకోవాలని పార్టీ పెట్టే ముందు కలలు కన్నాను.. నిజంగానే ఆ స్థాయికి మనం వెళ్లామని చెప్పారు.ఇక మీదట పార్టీని స్వయంగా తానే ఆఫీస్ నుంచి మానిటర్ చేస్తానని అన్నారు. ఒక్క ఓటమితో చాలా మంది పిట్టల్లా మారిపోతారు.. అయినా మనం పారిపోలేదు. తట్టుకున్నాం.నిలబడ్డాం.. ఓడిపోయినా కూడా పేదల కష్టాలు తీర్చే ప్రయత్నం చేశామని చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా తట్టుకొని నిలబడే గుణం నాకు ఉంది.. గుణంతోనే నిలబడ్డాం.. రికార్డు స్థాయి విజయం సాధించామని అన్నారు. విభిన్న ప్రతిభావంతుల వినతులను, వారు తెలియచేసిన సమస్యలను మంత్రివర్గం ముందుకు తీసుకువెళ్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు.వారి సమస్యల పరిష్కారంపై చర్చిస్తామన్నారు. విశాఖపట్నంలో పవన్‌కు విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్ 2ను సవరించి రోస్టర్ పాయింట్ 6ని జనరల్ చేయాలని, దీని వల్ల అర్హులైన అంధ పురుష అభ్యర్థులకు కూడా మేలు జరుగుతుందని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విభిన్న ప్రతిభావంతులకు వ్యక్తిగత రేషన్ కార్డులు మంజూరు చేయాలని, దీనివల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయని విన్నవించారు. ఈ సందర్భంగా తమకు ఇస్తున్న సామాజిక పింఛన్ల పంపిణీలో తలెత్తుతున్న ఇబ్బందులను తెలిపారు. దివ్యాంగుల సమస్యలు ఓపికగా విన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేబినెట్‌లో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఉప ముఖ్యమంత్రి దృష్టికి ఆటో డ్రైవర్ల సమస్యలు

విశాఖపట్నంకి చెందిన పలువురు ఆటో డ్రైవర్లు తమ సమస్యల్ని తెలియచేస్తూ ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి వినతి పత్రం అందించారు. స్త్రీ శక్తి పథకం వల్ల తమ ఆదాయం తగ్గిందని వాపోయారు. ఆ వినతి పత్రం పరిశీలించిన ఆయన స్త్రీ శక్తి పథకం సూపర్ సిక్స్ హామీల్లో భాగమని, ఈ పథకం ద్వారా మహిళలకి ఆర్థికపరమైన వెసులుబాటు ఇవ్వాలనేది కూటమి ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఆటో డ్రైవర్లు ఆదాయ మార్గాల పెంపు అంశం, వారు తెలిపిన ఇతర సమస్యల్ని మంత్రివర్గం ముందుకు తీసుకువెళ్తానని తెలిపారు.సగటు మనిషి కోపం నుంచి పుట్టిందే జనసేన అని ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖలో నిర్వహించిన 'సేనతో సేనాని' సభలో ఆయన మాట్లాడారు.ఈ 11 ఏళ్ల ప్రయాణంలో కుటుంబం, సినిమాల కంటే జనసేన పార్టీపైనే ఎక్కువ దృష్టిపెట్టానని తెలిపారు. అందుకే వందశాతం స్ట్రైక్ రేట్‌తో దేశంలోనే చరిత్ర సృష్టించామన్నారు. తగిలిన ఎదురు దెబ్బలు మరింత రాటుదేల్చాయి.. ఎన్ని కష్టాలు వచ్చినా తట్టుకుని నిలబడ్డాం కాబట్టే ప్రజలకు మేలు చేస్తున్నామని తెలిపారు. వీరమహిళల సేవలను ఎప్పటికీ మరచిపోలేమన్నారు. ఏ సిద్ధాంతాలు, నిబద్ధతతో వచ్చామో ఇప్పటికే అలాగే ఉన్నామని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి సభకు వచ్చిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు."కులం, కుటుంబం, రాష్ట్రం, ప్రాంతం కోసం పెట్టిన పార్టీ కాదు మనది. ఉద్ధానం కిడ్నీ బాధితుల సమస్యలు పరిష్కరించాం. ఏజెన్సీలో డోలీ మోతలు చూసి నా హృదయం ద్రవించింది. ప్రజల కష్టాలు పరిష్కరించినప్పుడు నా నిర్ణయం సరైందే అనిపించింది. పదేళ్లపాటు నన్ను నేను పరీక్షించుకుని పార్టీ పెట్టా. చిన్న సమస్యలు వచ్చాయని అనేకమంది పారిపోయారు. ఐడియాలజీ ఉన్నవారే ఇప్పటికీ నాతో నడుస్తున్నారు. ఏ భావన, ఆలోచన లేకుండానే పార్టీలు పెట్టేస్తామా? నిస్వార్థంగా పనిచేస్తున్నాం.. మంచి ఫలితాలే వస్తున్నాయి. 2019-24 మధ్య మనల్ని అనేక రకాల బాధలు పెట్టారు. అయినా ప్రధాని, హోంమంత్రిని సాయం అడగలేదు. ఆనాడు కేంద్ర పెద్దల సాయం అడిగేకంటే పార్టీ మూసుకోవడం మంచిదనుకున్నా.మన మహిళలు పేరంటాలకూ వెళ్లాలి.. పోరాటాలూ చేయాలి. ప్రజలు బాగుండాలని కోరుకుంటాం.. ఎంతవరకైనా వెళ్తాం. జనసేన భవిష్యత్తును ప్రజలు చూశారు. సినిమా నటుల లోపల కూడా రగిలే అగ్నిగుండాలు ఉంటాయి. కమ్యూనిస్టు, సోషలిస్టు అనే చైనా, రష్యా రాజకీయాల్లో అనేక మార్పులు వచ్చాయి. ఇస్లామిక్ సిద్ధాంతాలు పాటించే అరబ్ దేశాల్లోని మహిళలకు డ్రైవింగ్ హక్కులు కూడా వచ్చాయి. మనుషులు, సిద్ధాంతాలకు కాలగమనంలో మార్పులు తథ్యం. నేను విప్లవ పంథాలోకి వెళ్లలేదు.. తుపాకులు పట్టుకోలేదు. ప్రజాస్వామ్య సమాజాల్లో హింసావాదంతో ఏమీ సాధించలేం. దసరా తర్వాత త్రిశూల్ కార్యక్రమం ప్రారంభిస్తున్నాం.

# నీచ రాజకీయాలు.. వైసీపీ డీఎన్ఏ!

జగన్ హయాంలో సొంత తల్లి, చెల్లి, కుటుంబ సభ్యులకు రక్షణ లేక రాష్ట్రం వదిలి పోయారని ఆయన ఆరోపించారు. సొంత పార్టీ ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేసి 48 గంటలు దాచిన చరిత్ర వైసీపీది అన్నారు. సత్య హరిశంద్రుడి కన్నా వైసీపీ నేతలే నిజాయితీపరులు అన్న విధంగా ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, పేర్ని నాని వంటి కొందరు వైసీపీ నాయకుల రాజకీయ జీవితం ఎప్పుడో ముగిసిపోయిందన్నారు. షెడ్‌లో పనికిరాని వాహనాల్లా మారారని ఎద్దేవా చేశారు. అందుకే, టీవీలు, పత్రికల్లో కనిపించేందుకు అసత్యాల స్క్రిప్ట్‌లతో నీచమైన రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఆయన ఆరోపించారు.రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తీసుకురాలేని కోడిగుడ్డు వైసీపీ నేత కూడా మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. వీరి రోజువారీ కార్యక్రమం ఒకటే తాడేపల్లి నుంచి వచ్చిన స్క్రిప్ట్‌ను అనుసరించి అసత్య ప్రచారాలు చేయడం, రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడం, మేము బతికే ఉన్నామని చెప్పుకోవటమే అన్నారు. నీచ రాజకీయాలు వైసీపీ డీఎన్ఏలోనే ఉన్నాయి అన్నారు. బాబాయ్‌ను గొడ్డలితో నరికిన ఘటన నుంచి గులక రాయి డ్రామాల వరకు, వైసీపీ రాజకీయ నాటకాలు చూసి రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం పేదలకు ఇల్లు కట్టించి పేదల కళ్ళలో ఆనందం చూస్తే, వైసీపీ నేతలు మాత్రం రుషికొండ ప్యాలస్ కట్టి జగన్మోహన్ రెడ్డి కళ్ళలో ఆనందం చూశారు. ఇది పెత్తందారి పోకడ్లకు నిదర్శనం కాదా? అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటం, ప్రజలకు న్యాయం చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వైసీపీ మార్క్ అరాచకాలు, అక్రమాలు, హత్య రాజకీయాలకు చరమగీతం పాడేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.భాజపా అగ్రనేతల మద్దతు కోరేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు.బిహార్‌లో చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రశ్నలు లేవనెత్తిన ఆయన.. మెజార్టీ ఉన్నంత మాత్రాన ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడానికి అధికారం కల్పించినట్లు కాదన్నారు."సమర్థత ఆధారంగా నా అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరుతూ రాజ్యసభ, లోక్‌సభ సభ్యులందరికీ లేఖలు రాశా. ఒకవేళ అనుమతిస్తే.. భాజపా అగ్రనేతలను కలిసి వారి మద్దతు కోరేందుకు సిద్ధంగా ఉన్నా" అని అన్నారు. రాంచీలో విలేకరులతో మాట్లాడిన ఆయన.. ఝార?ండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను కేంద్రం ఇబ్బందులకు గురిచేసిందని, ఆయన వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసిందని ఆరోపించారు. ఇదిలాఉంటే, సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్ర ఎన్నికకు వేదిక సిద్ధమవుతోంది.

# చంద్రబాబు పెద్ద క్రెడిట్ చోర్..

కుప్పంకు మాజీ సీఎం జగన్ 2024 ఫిబ్రవరి 26 హంద్రీనీవా ద్వారా నీళ్లు ఇచ్చారన్నారు. అప్పుడు జగన్ నీళ్లు ఇస్తే చంద్రబాబు తన వల్లే నీళ్లు వచ్చాయని చంద్రబాబు ఇప్పుడు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా తాను కూడా జగన్ హంద్రీనివా ద్వారా కుప్పానికి నీళ్లు ఇచ్చిన కార్యక్రమంలో పాల్గొన్నానని చెప్పారు.పోలవరం మీద చర్చకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. పోలవరం డయాఫ్రం మీ వల్ల పోయిందా, మా వల్ల పోయిందా అనేదానిపై చర్చకు సిద్ధమని చెప్పారు. డబ్బులు కాజేయాలనే ఉద్దేశంతో పోలవరాన్ని నాశనం చేశారన్నారు. దానిని బాగు చేయాలంటే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నిపుణులు వచ్చినా దానిని సరిచేయలేరని విమర్శించారు. కాఫర్ డ్యాములు రెండు కూడా 2018లో ప్రారంభించారన్నారు. వాటి పనిచేసే కాలం మూడేళ్లే అన్నారు. డయాఫ్రం వాల్ నిర్మించిన తరవాత వాటిని మూసివేయాలని అన్నారు. వాటిని మూసివేస్తేనే జల విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేయవచ్చన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు సక్రమంగా జరగడం లేదని, దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు గత, ప్రస్తుత విధానాలే కారణమని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.గతంలో చంద్రబాబు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్లే పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని అంబటి ఆరోపించారు. అంతర్జాతీయ నిపుణులు సైతం ఆయన చేసిన పనులకు తలలు పట్టుకున్నారని అన్నారు. "నిబంధనల ప్రకారం డయాఫ్రం వాల్ 1.5 మీటర్ల వెడల్పుతో, రాతి పొర తగిలేంత లోతు వరకు నిర్మించాలి. కానీ గతంలో కేవలం 0.9 మీటర్ల వెడల్పుతోనే కమీషన్ల కోసం కక్కుర్తిపడి నాసిరకంగా కట్టారు" అని ఆయన విమర్శించారు. ఇప్పుడు కూడా పనులు సరైన పద్ధతిలో జరగడం లేదని దుయ్యబట్టారు.కుప్పం నియోజకవర్గానికి నీళ్లు ఇచ్చింది జగన్ అయితే, ఇప్పుడు చంద్రబాబు ఆ ఘనతను తన ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అంబటి విమర్శించారు. "1989 నుంచి కుప్పం ఎమ్మెల్యేగా ఉన్న చంద్రబాబుకు ఎప్పుడూ అక్కడికి నీళ్లు ఇవ్వాలనే ఆలోచన రాలేదు. 2024 ఫిబ్రవరిలో జగన్ నీళ్లు ఇస్తే, ఇప్పుడు లైనింగ్ పనుల పేరుతో సీఎం రమేష్ కంపెనీకి డబ్బులు కట్టబెడుతున్నారు" అని ఆయన ఆరోపించారు. ఒకరు చేసిన పనికి మరొకరు పేరు తెచ్చుకోవడంలో చంద్రబాబు ఆరితేరారని ఎద్దేవా చేశారు.మంత్రి రామానాయుడిపైనా అంబటి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన 'రామా నాయుడా లేక డ్రామా నాయుడా?' అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టుపై వాస్తవాలు మాట్లాడేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఇది సవాలు కాదని, చర్చకు రావాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నట్లు అంబటి రాంబాబు పేర్కొన్నారు. న్యూఢిల్లీ: దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.కేవలం ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు.పహల్గాం ఉగ్రదాడి-ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. "ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది. ఈనేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా.. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదు.మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోంది. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదు" అని మంత్రి పేర్కొన్నారు.భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి.

## సిర్పూర్ కాగజ్‌నగర్, మంచిర్యాల స్టేషన్లలో వందే భారత్ హాల్టింగ్

అంతకుముందు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కి బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. సీలింగ్ ఎత్తివేతపై అవగాహన లేకుండా ముందుకెళ్తోందని మండిపడ్డారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు పరిగణనలోకి తీసుకోలేదు. హైకోర్టు డెడ్‌లైన్‌తో హడావుడిగా నిర్ణయం తీసుకున్నారని ఎద్దేవా చేశారు. ఇది లీగల్‌గా నిలబడే అవకాశం లేదని రఘునందన్‌రావు అన్నారు.బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు అవగాహన లేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శలు చేశారు. ప్రత్యేక జీవోలతో బీసీ రిజర్వేషన్లు సాధ్యం కాదని అన్నారు. లీగల్‌గా వచ్చే అడ్డంకులకు కాంగ్రెస్‌దే బాధ్యత అని చెప్పారు. ముస్లింలను జతచేసి బీసీ రిజర్వేషన్లంటే ఎలా సాధ్యం అని అనుమానం వ్యక్తం చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్ వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తెలంగాణలోని సిర్పూర్ కాగజ్‌నగర్, మంచిర్యాల స్టేషన్లలో హాల్టింగ్ ఏర్పాటు చేస్తూ రైల్వేశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.గత సంవత్సరం ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన ఈ రైలుకు ఈ రెండు స్టేషన్లలో స్టాప్ లేకపోవడంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జి. కిషన్ రెడ్డి రైల్వేశాఖ దృష్టికి తీసుకెళ్లగా, అందుకు సానుకూలంగా స్పందించిన రైల్వేశాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ప్రజల విజ్ఞప్తి మేరకు రైల్వే అధికారులు హాల్టింగ్‌కు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రజల తరపున ప్రధానికి, రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు ట్విట్టర్ వేదికగా ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఈ ప్రాంతాల ప్రయాణికులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.

# నాగయ్యపేటలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ఘనంగా



ఉత్తరాంధ్ర ప్రతినిధి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సోమవారం ఉదయం ప్రారంభమైంది. ఈ క్రమంలో మాడుగుల నియోజకవర్గంలోని నాగయ్యపేట పంచాయతీ పరిధిలో కూడా పింఛన్లు పంపిణీ చేశారు. ఇంతకుముందు వివిధ కారణాలతో ఆగిపోయిన పింఛన్లు మళ్లీ యథావిధిగా మంజూరు చేయాలని మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు బండారు సత్యనారాయణ పట్టుదలతో కృషి చేయగా, ప్రభుత్వం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంజూరు చేయబడినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగయ్యపేట పంచాయతీ సర్పంచ్ కర్రి పుష్ప దేముళ్ళు, పంచాయతీ జనరల్ సెక్రటరీ కర్రి ఎర్రినాయుడు, మాడుగుల నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు కర్రి నాయుడు, గ్రామ బీసీసెల్ అధ్యక్షులు కొట్యాడ రవి, తెలుగు యువత అధ్యక్షులు గొర్లి వెంకటరావు, రైతు విభాగ అధ్యక్షులు కొమ్మినేని కృష్ణ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. కార్యక్రమానికి సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై లబ్ధిదారుల ఆనందాన్ని పంచుకున్నారు. ప్రజలు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేశారు.

## డాల్ఫిన్ నోస్ రైల్ కాలనీ లో గణపతి మహోత్సవాలు



ఉత్తరాంధ్ర ప్రతినిధి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: పాత సౌత్ జైల్ రోడ్డు సమీప డాల్ఫిన్ నోస్ రైల్ కాలనీ లో వరసిద్ధి వినాయక పంచరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక చిల్డ్రన్స్ పార్క్ వేదికగా గణపతి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించామన్నారు. ఇదే క్రమంలో లక్ష్మీ గణపతి హోమం నిర్వహణతో పాటు 3000 మందికి అన్న సమారాధన చేశామని తెలిపారు. ప్రతి రోజూ కూడా భక్తి ప్రధానమైన సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసామన్నారు. పోలీసు శాఖ సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా స్వామివారి విగ్రహ నిమజ్జనం ఊరేగింపును కోస్టల్ బ్యాటరీ తీరం వరకు నిర్వహిస్తామన్నారు. గడచిన అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో స్థానికులు అందరూ కలిసిమెలిసి ఐక్యతను చాటుకునే విధంగా గణపతి మహోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. కాలనీలోని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు, పిల్లలు, ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు.

## మోడీ తల్లి హీరాబెన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీని కఠినంగా శిక్షించాలి డోన్ బిజెపి నాయకులు



డోన్ ప్రతినిధి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: బీహార్ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ మరియు కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఓటర్ వికాస్ యాత్రను ప్రారంభించారు. యాత్ర జరుగుతున్న సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మరియు వారి మాతృ మూర్తి స్వర్గీయ హీరాబిన్ మోడీని దూషిస్తూ అనుచిత అవమానకరమైన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాక్యాలు నిరసిస్తూ సోమవారం నాడు బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ మీద వెంటనే చర్యలు తీసుకోవాలని డోన్ పాతబస్టాండ్ వద్ద నిరసన తెలుపుతూ రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేస్తూ నిరసన తెలిపిన డోన్ బీజేపీ నాయకులు ఈ కార్యక్రమంలో బిజెపికిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, విశ్వకర్మ ఇంప్లిమెంటేషన్ మెంబెర్ ఆర్మీ రామయ్య, మాజీ జిల్లా కార్యదర్శి రామచంద్ర నాయుడు, ఓబీసీ జిల్లా నాయకులు ఆవుకు వెంకటేశ్వర్లు, యువనాయకులు రాజ్ పురోహిత్ కమలేష్, హరినాయుడు, ఉమ్మాజి రావ్, ముదిరాజ్ లక్ష్మి నారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ జగదాంబ తల్లి ట్రాలీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్

నూతన అధ్యక్షుడి ఎన్నిక

నూతన అధ్యక్షులుగా చిట్లూరి పుల్లారావు





జీలుగుమిల్లి సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఉన్న హైస్కూల్ సెంటర్‌లో శ్రీ జగదాంబ తల్లి ట్రాలీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను సంఘం కోశాధికారిదారా మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చిట్లూరి పుల్లారావు నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం పుల్లారావు మాట్లాడుతూ డ్రైవర్ల సంక్షేమం, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు. వాహనాలను సరైన రీతిలో నడుపుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని ఆయన కోరారు. డ్రైవర్లు అందరూ సంఘటితంగా ఉండి, ఆటో యూనియన్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, సెక్రటరీ గుడ్ల రాంబాబుతో పాటు కార్యవర్గ సభ్యులు నరసింహ, జనార్ధన్, రవీంద్ర, బి. ప్రసాద్, వినోద్, మోహన్, గోపి, డేవిడ్, వై.శ్రీను, వి.శ్రీను, సునీల్, యాసిన్, కె. మహేష్, ఎం. ఆనంద్, ప్రశాంత్, రామకృష్ణ మరియు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు, మత్స్యకారులకు అండగా టిడిపి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



ఉత్తరాంధ్ర ప్రతినిధి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్యకారులు, రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండేవిధంగా పాలన సాగితుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సూచనలు మేరకు ఎన్టీఆర్ భరోసా ఫింఛన్లు కొత్త లబ్ధిదారులకు రెండవరోజు గంటా నూకరాజు చేతులమీదుగా అందించారు. బోయవీధి, తోట వీధి, కాలేజీ రోడ్డు,రెల్లివీధి, గ్రామంలో జరిగిన ఈ ఫింఛన్ల పంపిణీ కార్యక్రమంను ఉద్దేశించి గంటా నూకరాజు మాట్లాడారు. రాష్ట్రంలో ఎవరూ కూడా ఆకలితో ఉండకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక పథకాలను అందిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా రైతులకు కూడా అన్ని విధాలుగా అండగా ఉంటూ సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందించడం, పండిన పంటకు గిట్టుబాటు ధర అందించడంతో పాటు ఎన్టీఆర్ రైతు భరోసా కింద 20,000 రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో అందిస్తున్నారని అన్నారు. నేడు రాష్ట్రంలో ప్రతీ సామాన్యుడు సంతోషంగా ఉన్నారని అన్నారు. వారి కళ్ళల్లో ఆనందం కోసం రోజుకు ఇరవై గంటలు కష్టపడి పనిచేస్తున్న ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చురకల రమణ,కాసరపు నాగరాజు,కొక్కిరి అప్పన్న, సంకురు బుక్త జోగారావు, అర్ధపాక గురునాద్, కొప్పిలి గురుమూర్తి,కర్రి శివ, చింతకాయల అశోక్,సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ వార్డులకు సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయాలని సిపిఐ మున్సిపల్ కౌన్సిలర్

పి సుంకయ్య కలెక్టర్ కి వినతి



డోన్ ప్రతినిధి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: డోన్ పట్టణంలో మునిసిపాలిటీలో ఉన్న నాలుగు ఎస్సి వార్డులకు 16,17,15,3,వార్డులు అలాగే 28వ ఎస్టి వార్డుకు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయాలని సోమవారం నాడు పీజీఆర్ఎస్ ప్రోగ్రాంలో జిల్లా కలెక్టర్ రాజకుమారికి డోన్ సిపిఐ 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పి. సుంకయ్య వినతి పత్రం ఇవ్వడం జరిగింది స్పందించిన కలెక్టర్ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల గురించి రాష్ట్రస్థాయి కమిషనర్ కు మీరిచ్చిన అర్జీ విషయమై పరిష్కారానికి వెంటనే పంపి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ కౌన్సిలర్ మాట్లాడుతూ 2019 నుండి 2025 వరకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయలేదని అనేకసార్లు మున్సిపల్ కౌన్సిల్లో ప్రస్తావించినా కూడా ప్రయోజనం లేదని ఇప్పటికైనా అణగారిన వెనుకబడ్డ ఎస్సీ ఎస్టీ వార్డులు అభివృద్ధి కోసం ప్రజల మౌలిక వసతుల కోసం ప్రధానంగా ప్రధాన వార్డులోని మసీదు వెనుక భాగం త్రివర్ణ కాలనీ హొసన్న మందిర్ వీడియోస్ కాలనీ సర్వోత్తమ రెడ్డి కాలనీ బ్రాండ్స్ కాలనీ బ్రాండ్స్ కాలనీ డిగ్రీ కాలేజీ ప్రభుత్వ హాస్పిటల్ వరకు సిసి రోడ్లు కాలువలు వీధిలైట్ల ఏర్పాటు కోసం కరెంటు స్తంభాలు ఇవి పరిష్కారం కాలేదని పరిష్కారం కావాలనుకుంటే 14 ఫైనాన్స్ నిధులు కనీసం పిల్ల కాలువలు కూడా ఏర్పాటు చేయలేకపోయామని చట్టబద్ధంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఉన్నా సరే వాటిని విడుదల చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది కనీసం ఇప్పటి ప్రభుత్వమైన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేసి వార్డుల అభివృద్ధి వార్డుల మౌలిక వసతుల కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వెంటనే విడుదల చేయాలని చెప్పేసి సిపిఐ 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పి సుంకయ్య ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జిల్లా కలెక్టర్ స్పందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## జాయింట్ లో ఉన్న పొలాన్ని జాయింట్ తీసే హక్కు సర్వేయర్ సుమన్ కి ఎవరు ఇచ్చారు....?



ప్రజా సమస్య వేదికలో పాల్గొనీ ప్రజలనుండి వినతులను స్వీకరించిన కలెక్టర్ గనియ రాజకుమారి





డోన్ ప్రతినిధి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: డోన్ పట్టణంలోని మున్సిపాలిటి ఆఫీస్ నందు నంద్యాల జిల్లా కలెక్టర్ గనియా రాజకుమారి ప్రజా సమస్య వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గనికి చెందిన వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి ఎక్కువగా భూ సమస్యలపై ఫిర్యాదులు అందజేశారు. జాయింట్ లో ఉన్న నా పొలాన్ని తీసేసిన మా గ్రామ సర్వేయర్ సుమన్ పై చర్యలు తీసుకోవాలి.... డోన్ మండలం కామగానిగుంట్ల గ్రామానికి చెందిన ఉమా మహేశ్వర నాయుడు తెలిపిన వివరాల ప్రకారం తనకి తన తల్లి లక్ష్మీదేవికి కామ గాని గుంట్ల గ్రామంలో 7.25 ఎకరాల భూమి ఉందని మా గ్రామానికి చెందిన రామచంద్రుడు దూదేకుల దస్తగిరి అను వ్యక్తులకు గత తాసిల్దార్ అందరికీ కలిపి జాయింట్ లో భూమిని పెట్టారని కానీ మా గ్రామానికి చెందిన సర్వేయర్ సుమన్ కొందరు వ్యక్తులతో డబ్బు తీసుకొని ఆ జాయింట్ ని తీసేశారని ఈ విషయం గురించి డోన్ మున్సిపల్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయనకు పొలాన్ని జాయింట్ తీసే అధికారం లేకున్నా జాయింట్ తీసేశారని అధికారులు స్పందించి మా గ్రామ సర్వేయార్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి నేటికీ 30 ఏళ్లు పూర్తి చేసుకున్న నారా చంద్రబాబునాయుడుకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



డోన్ ప్రతినిధి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి నేటితో 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నారా చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, అభివృద్ధి వారికి అంకితభావం, రాష్ట్రాన్ని సమగ్రంగా తీర్చిదిద్దాలన్న వారి దూరదృష్టి భావి తరాలకు మార్గదర్శిగా నిలుస్తుందని. భవిష్యత్తులోనూ మీరు మరిన్ని విజయాలను సాధించాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ 3 దశాబ్దాల కాలంలో 4 సార్లు సిఎంగా నారా చంద్రబాబు నాయుడు,తెచ్చిన 30 అతి కీలకమైన పథకాలు, కార్యక్రమాలు......ప్రజల వద్దకు పాలన, జన్మభూమి కార్యక్రమం,ప్రజా చైతన్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం,బాలికా విద్యకు ప్రాధాన్యం మహిళలకు దీపం పథకం, కులవృత్తులకు గౌరవం- బిసిలకు ఆదరణ పథకం, ఎస్సీల రక్షణ కోసం పున్నయ్య కమిషన్ సూచనల అమలు ,బిసిలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు,మైనారిటీలకు సంక్షేమం భద్రత ప్రత్యేక పథకాలు తొలి సారి డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు, విద్యుత్ రంగ సంస్కరణల అమలు,ప్రైవేటు రంగంలో తొలి విమానాశ్రయ,టెలికాం సంస్కరణలకు కీలక సూచనలు,పిపిపి విధానంలో నేషనల్ హైవేస్ కు అంకురార్పణ- గ్రామగ్రామాన రోడ్లు,ఐటీ కి ప్రాధాన్యత హైటెక్ సిటీ నిర్మాణం,పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజ్ లు ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజ్ ల ఏర్పాటు విజన్ 2020 తో పాలనకు కొత్త రూపు విద్యా రంగంలో మార్పులు 1.80 లక్షల టీచర్ల నియామకం నాలెడ్జ్ ఎకానమీకి నాంది స్థానిక టూరిజానికి అత్యంత ప్రాధాన్యం- దేవాలయాల పరిరక్షణ డిజిటల్ గవర్నెన్స్ తో సేవలు సులభతరం,డిజిటల్ కరెన్సీ కమిటీ కి నేతృత్వం స్వచ్ఛభారత్ కమిటీకి నేతృత్వం అన్నా క్యాంటీన్ లు,రైతుల కోసం దేశంలో తొలి సారి ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ అన్నదాతకు అండ రైతులకు సబ్సిడీలు యాంత్రీకరణ సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం నదుల అనుసంధానంలో విజయం అట్టడుగున ఉన్న దళితుల కోసం ఎస్సీ వర్గీకరణ అమలు, రియల్ టైం గవర్నెన్స్ పారదర్శక పాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి నిర్మాణం పేదరిక నిర్మూలన-%ూ%4 వంటి పథకాలు కార్యక్రమాలు సంస్కరణలు చేశారని అన్నారు.

## సంపూర్ణ పోషణ ప్రతి ఇంట వెలుగు



అమడగూరు సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: అమడగూరు,మండల పరిధిలో నీ, ఉన్న అంగన్వాడి కేంద్రంలో సో మవారం, ( ఐసిడిఎస్ )2 వ సేంటర్ లో స్థానిక ఆహార మహోత్సవ సంపూర్ణ పోషక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామ్ నాథ్ రెడ్డి, ఎంపీడీవో మునెప్ప, స్పెషల్ ఆఫీసర్,వైద్యాధికారి అపర్ణ,బావ పక్రుద్దీన్, మాట్లాడుతూ ప్రతి తల్లి బిడ్డ ఆరోగ్యం బాగుండాలని గర్భవతి ఆయన 3 నెలలో నుండి మంచి పోషక ఆహార పదార్థాలు తీసుకుంటూ తమ బిడ్డ శ్రేయస్సును కోరాలని ముఖ్యంగా పాతకాలపు పద్ధతులను పాటించి తీసుకోవాలని ఆకుకూరలు విటమిన్స్ పదార్థాలు కల్తీ లేని ఆహారాలు తీసుకోవాలని క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేపించుకోవాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామ్,నథ్ రెడ్డి ఎంపీడీవో మునెప్ప స్పెషల్ ఆఫీసర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి ఐసిడిఎస్ కార్యకర్తలు ఆ, గర్భవతులు ,బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## పి 4 స్కీమ్ కింద చాకలి చంద్రయ్య కుటుంబాన్ని చేర్చాలని ఎంపీకి వినతి



దేవనకొండ సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: పి 4 స్కీమ్ కింద దేవనకొండ చాకలి చంద్రయ్య కుటుంబాన్ని చేర్చాలని మాజీ సర్పంచ్ ఉచ్చిరప్ప, టీడీపీ యువ నాయకులు శాంతికుమార్ ఎంపీ నాగరాజుకు విన్నవించారు. చంద్రయ్యకు ఫిట్స్ రావడంతో ఏ పని చేయలేదని, అతని భార్య గాయత్రి కూలికి వెళ్లి కుటుంబాన్ని పోషిస్తుందన్నారు. వీరికి ఇద్దరు కూతుర్లు ఒకరు 6 వ తరగతి, ఇంకొకరు 9వ తరగతి చదువుతున్నారు ఒక చిన్న రేకుల షెడ్డు వేసుకొని దానిలో జీవనం కొనసాగిస్తున్నారని ఎంపీకి వారు వివరించారు. వీరి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పి 4 స్కీమ్ కింద చేర్చాలన్నారు.

# 48వ వార్డులో మౌలిక వసతులు కల్పించాలని జీవీఎంసీ
# కమీషనర్ కు,మేయర్ కు వినతి అందించిన గంకల కవిత అప్పారావు యాదవ్

**న్యూ శ్రీనివాస్ నగర్,ఇందిరా నగర్ -3లో మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని వినతి అందజేత**

**పారిశుధ్య కార్మికులు,రింగ్ పోల్స్, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని కోరిన గంకల**



ఉత్తరాంధ్ర ప్రతినిధి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: జీవీఎంసీ 48వ వార్డులో మౌలిక వసతులు కల్పనకు సహకరించాలని 48 వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్,స్టాండింగ్ కమిటీ మెంబెర్ గంకల కవిత అప్పారావు యాదవ్ సోమవారం జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్,మేయర్ పీలా శ్రీనివాస్ కు వినతి అందజేశారు.వార్డులో గల న్యూ శ్రీనివాస్ నగర్,ఇందిరా నగర్ -3లో ఆర్థికంగా,సామాజికంగా వెనుకపడి ఉన్న వర్గాల వారికీ అందుబాటులో మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు.జీవీఎంసీ 48 వ వార్డు కొండవాలు ప్రాంతం కావడంతో తక్కువ మంది పారిశుధ్య కార్మికులతో వార్డులో పారిశుధ్య సమస్య పూర్తిగా పరిష్కారం కావడం లేదని కావున పారిశుధ్య కార్మికులను నియమించాలని,వార్డులో వీధి దీపాలు సరిగ్గా లేకపోవడం వలన చిల్లర దొంగతనాలు, ఆకతాయిల ఆగడాలు ఎక్కువ అవుతునయని రింగ్ పోల్స్, సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, స్మశాన వాటికకు సెక్యూరిటీ గార్డును,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సెక్యూరిటీ గార్డ్ ,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,ప్రధాన జంక్షన్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని వినతి అందజేశారు.ఈ విషయంపై కమీషనర్, మేయర్ సానుకూలంగా స్పందించారని గంకల కవిత అప్పారావు యాదవ్ పేర్కొన్నారు.

# వైవియు అభివృద్ధి పై జిల్లా పర్యటన కు వస్తున్న ఉన్నత విద్యా శాఖ మంత్రి లోకేష్ స్పందించాలి లేని పక్షంలో ఆందోళనలు

**ఉమ్మడి కడప జిల్లాకు విద్యా కేంద్రం గా వున్నా వైవియు అభివృద్ధికి 100 కోట్ల రూ. నిధులు కేటాయించాలి...**

**ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్ డిమాండ్**

**వైవియు ప్రధాన గేట్ వద్ద విద్యార్థుల తో కలిసి ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన**

కడప ప్రతినిధి సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: కడప జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిధుల కొరతతో అభివృద్ధి లో వెనుకబడిన యోగి వేమన విశ్వ విద్యాలయం కు 100 కోట్ల నిధులు కేటాయించేటట్లు హామీ ఇవ్వాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం వైవియు ప్రధాన ద్వారం వద్ద విద్యార్థుల తో కలిసి ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైవియు ఏర్పాటుకావస్తు 20 సంవత్సరాలు అవుతున్న ఇంకా అభివృద్ధిలో వెనుకబడి వుందని పరిశోధనలు, భోధనలల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతలు వైవియు కు వున్నా, నిధుల లేమి కారణంగా ప్రముఖ యూనివర్సిటీ ల స్థాయిలో నిలబడలేక పోతుందన్నారు. జిల్లాలో డిగ్రీ చదువుకున్న విద్యార్థులకు ఉన్నత చదువులు, పరిశోధనలకు తద్వారా మంచి భవిష్యత్తు విద్యార్థులకు వుండాలంటే యూనివర్సిటీలే కేంద్రాలని, అలాంటి వాటిలో ఉమ్మడి కడప జిల్లాలోని యోగి వేమన విశ్వవిద్యాలయం కాగా నిధులలేమి కారణంగా అభివృద్ధి లో వెనుకబడి ఉందని, పేద మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువుకు దూరం అవుతున్నారన్నారు..2006 సంవత్సరంలో యూనివర్సిటీ ఏర్పాటు సమయంలో అప్పటి ప్రభుత్వం 100 కోట్ల రూ. బడ్జెట్ తో 700 ఎకరాల్లో ప్రణాళికలు వేసి ఏర్పాటు చేశారని,అప్పట్లో సర్ సివి.రామన్ సైన్స్ బిల్డింగ్, పరీక్షల విభాగ భవనం, హాస్టల్ భవనాలు, గెస్ట్ హౌస్ 70 కోట్ల రూపాయలతో పూర్తికాగా మిగతా 30 కోట్ల రూపాయలు నిధులు అప్పటి అధికారుల నిర్లక్ష్యంతో వెనక్కు వెళ్లాయన్నారు. దీంతో అర్ధంతరంగా , మేనేజ్మెంట్ బిల్డింగ్ లు, ప్రహరీ గోడ నిర్మాణ దశలో ఆగిపోయాయి. 2006 సంవత్సరం లో వైవియు ఏర్పాటు ప్రణాళికలో భాగంగా వున్నా వైస్ ఛాన్సెలర్ బంగ్లా కు 2కోట్ల, 50 లక్షలు, రిజిస్ట్రార్ బంగ్లాకు 1కోటి 50 లక్షలు,టీచింగ్ ఫ్యాకల్టీ క్వార్టర్స్ కు 5కోట్ల 50లక్షలు, నాన్ టీచింగ్ క్వార్టర్స్ కు 4కోట్ల 50 లక్షలు, ఆడిటోరియం, స్కూల్, హెల్త్ సెంటర్ వీటన్నింటికి కేటాయించగా అప్పటి యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యం, స్వార్థం వలన నిర్మాణానికి నోచుకోలేకపోయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైవియు ప్రణాళికలో వున్నా ఇవన్నీ పూర్తయి ఉంటే దేశంలోనే ప్రముఖ స్థానంలో ఉండేదాన్నారు. ఈ 20 సం. లలో రాష్ట్రంలోని మిగతా యూనివర్సిటీ లకే అధికంగా నిధులు కేటాయించారు, కానీ వైవియు ని పట్టించుకోలేదన్నారు. పరిశోధనలు, బోధనల్లో ముందున్న, మౌలిక వసతులలేమి కారణంగా వెనుకబడిన యూనివర్సిటీ గానే పరిగనిస్తున్నారన్నారు. ఇంకా వర్సిటీలో ఉండాల్సిన ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్,లా, బి.ఎడ్ లాంటి కోర్స్ లను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. అందుకనే వెనుకబడిన ప్రాంతమైన కడప జిల్లాలో వున్నా వైవియు అభివృద్ధి కి 100 కోట్ల రూ. నిధులు కేటాయించి నిర్మాణం దశలో ఆగిపోయిన, వైవియు ప్రణాళికలో భాగంగా నిర్మించాల్సిన భవనాలకు నిధులు కేటాయించాలని, ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేయాలనీ, కొత్త కోర్స్ లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా పర్యటన కు వస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి వైవియు కు నిధులు కేటాయించేటట్లు చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైవియు ఆర్ఎస్ఎఫ్ కన్వీనర్ నరసింహులు నాయకులు సునీల్, ఉపేంద్ర, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# వ్యా.కా.స. జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి




**పాలక ప్రభుత్వాల ఊహాజనిత అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నది**

**మోడీ రాజ్యసభలో బలం లేక అప్రజాస్వామిక ఆర్డినెన్స్ చట్టాలు చేస్తున్నారు**

**ఎస్.ఈ.జెడ్, ఇండో సోలార్, ల్యాండ్ పుల్లింగ్ పేరుతో పేదల ఆస్తులు కాజేస్తున్నారు**

**భవిష్యత్ తరాలకు దేశంలో ఆహార ధాన్యాల కొరత రానున్నది**

**జిల్లాలో భూ కబ్జాలు పెరిగాయి**

**అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు, లంచాలకు లొంగిపోతున్నారు**

**గ్రామీణ రైతు, కూలీలు ఐక్యంగా ప్రతికటించాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.**

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: 2025 సెప్టెంబర్ 1వ తేదీ పొద్దుటూరు పట్టణ స్థానిక సిపిఎం పట్టణ కార్యాలయంలో, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం ప్రొద్దుటూరు పట్టణ కమిటీ "విస్తృత సమావేశం" టి.సురేష్ అధ్యక్షతన జరిగింది. సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... 2025 సెప్టెంబర్ 8, 9,10, తేదీలలో, కడప నగరంలోని హరిత హోటల్ నందు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ( ఏ.ఐ.ఏ.డబ్ల్యు.యు. ) "జాతీయ కౌన్సిల్ సమావేశాలు" జరుగుతున్నాయని, కేరళ, పశ్చిమబెంగాల్, త్రిపుర, రాజస్థాన్, తమిళనాడు తదితర 22 రాష్ట్రాల ప్రతినిధులతో పాటు, కేరళ ప్రభుత్వ చైర్పర్సన్ మాజీ ఎంపీ విజయ రాఘవన్, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు డాక్టర్ శివదాసన్, బెంగాల్ త్రిపుర మాజీ మంత్రులు హాజరవుతున్న ఈ సమావేశాలు జయప్రదం కావాలని, గ్రామీణ వ్యవసాయ కార్మికుల సమస్యలపై జరిగే చర్చలు సఫలం కావాలని, సిపిఎం కడప జిల్లా కమిటీ కోరుకుంటుందన్నారు. నేడు దేశంలో ప్రజలు 100 కి 68 మంది గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ప్రధాన వృత్తి వ్యవసాయము, పాడి పరిశ్రమ అని తెలిపారు. వ్యవసాయం లాభదాయకంగా లేదని, పాడి పరిశ్రమ మూతపడిందని, పాలక ప్రభుత్వాలు ఆదుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. భవిష్యత్తు తరాలకు ఆహార ధాన్యాల కొరత రానున్నదని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి, ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి పాలక ప్రభుత్వాలు ఊహాజనిత అభివృద్ధి పేరిట, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. గతంలో విజన్ 2020 విఫలమైందని, నేడు మళ్ళీ విజన్ 2047 పెట్టారని వారు గుర్తు చేశారు. 2013 సమగ్ర భూ పరిరక్షణ సమగ్ర చట్టంకు తూట్లు పుడిచే విధంగా దొడ్డిదారిన బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం 2018 సవరణ చట్టం ఒక్క శాతంగా ఉన్న కార్పొరేట్, బడ పెట్టుబడిదారులకు అనుకూలంగా తీసుకురావడానికి ప్రయత్నించిందని, ఢిల్లీ కేంద్రంగా రైతాంగ ఉద్యమం ఒకటిన్నర సంవత్సరం మొక్కవోని ధైర్యంతో 605 మంది ప్రాణ త్యాగాలతో తిప్పికొట్టారన్నారని గుర్తు చేశారు. చట్టాలను అమలు చేయాల్సిన పాలకులే చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆరోపించారు. రాజ్యసభలో బిజెపి కి బలం లేక ప్రజాస్వామిక పద్ధతుల్లో ఆడియన్స్ రూపంలో చట్టాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. జిల్లాలో భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ఎస్సీ, ఎస్టీ, బీ.సీ, చేతి వృత్తి దారుల, మైనార్టీ, ఒంటరి మహిళల, పేద రైతుల భూములను అన్యక్రాంతం చేసుకుంటున్నారని వారి అరణ్య రోదన వినేవారు లేకుండా పోతున్నారని వారు గుర్తు చేశారు. జిల్లాలోని అధికారులు రాజకీయ ఒత్తిళ్ళను ఎదుర్కొంటున్నారని, కొద్దిమంది లంచాలకు లొంగిపోతున్నారని, తప్పుడు పనులు చేయలేక సెలవులు పెట్టి పోతున్నారని, పేద ప్రజలు కోర్టుల్లో న్యాయపోరాటాలకు సంసిద్ధం కావాల్సిన దుర్గతి ఏర్పడిందని వారు తెలిపారు. ఈ విస్తృత సమావేశంలో పాల్గొన్నవారు సిపిఎం పొద్దుటూరు పట్టణ కార్యదర్శి కె.సత్యనారాయణ, పట్టణ కమిటీ సభ్యులు సాల్మన్, విజయ్ కుమార్, విశ్వనాథ్, డేవిడ్ రాజ్, రాఘవ, రామసుబ్బమ్మ తదితరులు శాఖ శాఖా కార్యదర్శులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎర్రగుంట్లలో భవన నిర్మాణ కార్మిక సంఘం వినతిపత్రం





ఎర్రగుంట్ల సెప్టెంబరు 1 యువతరం న్యూస్: భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎర్రగుంట్ల తహసిల్దార్కు వినతిపత్రం అందజేశారు. సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ 2010 నుండి 2019 మధ్యకాలంలో ప్రమాద బీమా, సహజ మరణ పరిహారం, వివాహ కానుక, ప్రసూతి సహాయం సహా 12 రకాల సంక్షేమ ఫలాలు లభించేవని గుర్తు చేశారు. అయితే గత ప్రభుత్వం జీఓ నెంబర్ 17 జారీ చేసి కార్మిక సంక్షేమ బోర్డులోని రూ.1600 కోట్ల నిధులను వాడుకోవడం ద్వారా కార్మికులకు అన్యాయం చేసిందని ఆరోపించారు. నేటి ప్రభుత్వం ఎన్నికలకు ముందు బోర్డును పునరుద్ధరించి మెరుగైన సంక్షేమ పథకాలు అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

**వారి ప్రధాన డిమాండ్లు:**

1. జీఓ నెంబర్ 17 రద్దు
2. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరణ
3. ప్రమాద బీమా రూ.10 లక్షలు
4. సహజ మరణ పరిహారం రూ.5 లక్షలు
5. వృత్తిపరమైన పనిముట్ల పంపిణీ
6. వివాహ కానుక రూ.2 లక్షలు
7. ప్రసూతి కానుక రూ.1 లక్ష
8. గుర్తింపు కార్డు కలిగిన కార్మికుడి మరణానికి పరిహారం
9. 50 సంవత్సరాలు నిండిన వారికి నెలకు రూ.5000 పెన్షన్
10. కార్మిక గుర్తింపు కార్డు రీన్యువల్ విధానం రద్దు
11. ప్రతి మండల కేంద్రంలో కార్మికులకు అడ్డకోయ స్థలాల కేటాయింపు

ఈ కార్యక్రమంలో కె.బాబు, వి.దానం, ఎన్.హుస్సేన్, ఆర్.రవికుమార్, షరీఫ్, ఎం.శ్రీనివాసులు, వెంకట స్వామి, సుబ్బయ్య, ఇమాం సాహెబ్, నాగరాజు, బాలసుబ్బయ్య, రామాంజనేయులు, చిరంజీవి, ఇర్ఫాన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లపై వైసిపి అసత్య ప్రచారం మానుకోవాలి

**ఎంపీ బస్తిపాటి నాగరాజు**





దేవనకొండ సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: పింఛన్లపై వైసిపి అసత్య ప్రచారం మానుకోవాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. దేవనకొండ లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందన్నారు. అంతేకాకుండా దేవనకొండ మండలంలో 46,000 ఎకరాలకి సాగునీరు అందించే లక్ష్యంగా 200 కోట్లతో ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయడం జరిగింది తొందరలోనే మంజూర అయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే ఏ కారణం లేకుండా పింఛన్లను ప్రభుత్వం తొలగిస్తుందని ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ప్రభుత్వం అర్హులైన వారికి తప్పకుండా పెన్షన్ అందజేస్తుందని వారికి తొలగించే అవకాశం లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, మాజీ జడ్పీటీసీ ఉచిరప్ప, సీనియర్ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, ఆకుల వీరేష్, బడిగింజల రంగన్న, రామారావు నాయుడు, మల్లయ్య,మల్లికార్జున గౌడ్, రాజశేఖర్ గౌడ్, మల్లేపల్లి రంగుడు, రాజుగోపాల్ గౌడ్, కాకర్ల శాంతి కుమార్, మలకన్న, సర్పంచులు నాగరాజు గౌడ్, చిన్నరామప్ప, శేశి రెడ్డి,వెలమకూరు భాస్కర్, బీజేపీ బోడా రవి, మరియు ఎంపీడీఓ జ్యోతి, సీఐ వంశీనాథ్, సచివాలయ సిబ్బంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# అద్భుతకళాఖండం బాహుబలి సెట్


**గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు**





ఉత్తరాంధ్ర ప్రతినిధి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: మనిషిలో ఉండే కళా నైపుణ్యానికి నిలువెత్తు నిదర్శనం వినాయకచవితి సందర్భంగా ఎగువపేట నూకాలమ్మ గుడి స్టేజ్ వద్ద వేసిన బాహుబలి సెట్ అని గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి జోన్ 3వ డివిజన్ ఎగువపేట గ్రామం నూకాలమ్మ గుడి స్టేజ్ వద్ద కారి శ్రీధర్, రుద్ర బాయ్స్ యూత్ వేసిన బాహుబలి సెట్ చూపరులను ఆకట్టుకుంటుంది. ఎంతో సుదీర్ఘంగా కష్టపడి, ఎంతో శ్రమకోర్చి తనలో ఉండే ప్రతిభను బయటకు తీసి ఎన్నో రోజులు కష్టపడి రుద్ర బాయ్స్ ఈ సెట్ వేశారని గంటా నూకరాజు తెలియజేసారు. ఇంత అద్భుతమైన సెట్ వేసిన రుద్ర బాయ్స్ టీమ్ కి నాయొక్క ప్రత్యేక ధన్యవాదములు అని అన్నారు. వినాయక చవితి, విజయదశమి వచ్చిందంటే నవరాత్రులు సందర్భంగా యువత వేసే భారీ సెట్స్ భక్తులను కట్టిపడేస్తాయని అన్నారు. ఎంతో చాకచక్యంగా ఎక్కడా ఖర్చు విషయంలో కూడా రాజీ పడకుండా వారియొక్క ప్రతిభను వెలికితేసే పనిలో నిమగ్నమై ఉంటారని, ఆ టాలెంటే నేడు నూకాలమ్మ గుడి స్టేజ్ వద్ద వేసిన బాహుబలి సెట్ అని అన్నారు. ఇలాంటి ఉత్సవాలు సందర్భంగా స్టేజ్ అలంకరణ, గోపురం నిర్మాణం విషయంలో యువత తనలో ఉండే అత్యున్నత ప్రతిభను వెలికితీస్తారని అన్నారు. ఇలాంటి ప్రతిభ ఉన్న యువతీ, యువకులకు అండగా ఉంటే ఇంకా వారి నైపుణ్యం బయటపడుతుందని వారిని ప్రభుత్వం ప్రోత్సాహించాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

# నేడు విశాఖజిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన



ఉత్తరాంధ్ర ప్రతినిధి సెప్టెంబర్1 యువతరం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు (సెప్టెంబర్ 2వ తేదీ మంగళవారం) విశాఖ జిల్లాలో పర్యటించనున్నారు. గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, ఉండవల్లి నుండి హెలికాప్టర్ లో మధ్యాహ్నం 1-50 గంటలకు కోస్టల్ బ్యాటరీ వద్ద గల హెలిపాడ్ ను చేరుకుంటారు. అక్కడ నుండి 1-55 గంటలకు హోటల్ నోవోటల్ చేరుకుంటారు. 2-00 గంటల నుండి 4-15 గంటల వరకు హోటల్ నోవోటల్ నందు జరగబోయే ఈస్ట్ కోస్ట్ మారీ టైం అండ్ లాజిస్టిక్ సమ్మిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి భాగస్వామ్యం అవుతారు. తిరిగి సాయంత్రం 4-20 గంటలకు హోటల్ నోవోటల్ నుండి బయలుదేరి కోస్టల్ బ్యాటరీ వద్ద గల హెలిపాడ్ ను చేరుకుంటారు. అనంతరం 4-30 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్లో గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, ఉండవల్లి వెళతారు.

# ప్రజల ఇళ్లకే చేరిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు





ఉత్తరాంధ్ర ప్రతినిధి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: విశాఖపట్నం నగరంలోని 50వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఆద్యంతం సానుకూల వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా టిడిపి 50వ వార్డు అధ్యక్షులు సనపల వరప్రసాద్ బి.టెక్ ముందడుగు వేసి, స్థానిక సచివాలయ సిబ్బంది, తెలుగు దేశం పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా, లబ్ధిదారులు సచివాలయానికి రావలసిన అవసరం లేకుండా వారి ఇళ్లకే స్వయంగా వెళ్లి నగదు అందజేయడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ విధానం లబ్ధిదారులలో ఆనందాన్ని కలిగించడమే కాకుండా, ప్రభుత్వ పథకాల పట్ల విశ్వాసాన్ని మరింతగా పెంచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సనపల వరప్రసాద్ మాట్లాడుతూ "మా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలకు తక్షణమే లబ్ధి చేరేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎవరికీ ఇబ్బంది కలగకుండా నేరుగా వారి వద్దకే వెళ్లి పింఛన్లు అందించడం మా ధ్యేయం. ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయి" అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి కార్యకర్తలు, సచివాలయ సిబ్బందిని అభినందిస్తూ, లబ్ధిదారుల సేవలో ఇలాగే కలసి పనిచేయాలని ఆకాంక్షించారు.

# వానప్రస్థ వృద్ధాశ్రమంలో గండి బాబ్జి జన్మదినం ఘనంగా

## సేవా కార్యక్రమాలతో టిడిపి కార్యకర్తలు పుట్టినరోజు వేడుకలు నిర్వహణ



ఉత్తరాంధ్ర ప్రతినిధి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి జన్మదినం సందర్భంగా 49వ వార్డులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఐటీడీపీ నాయకులు చింతు కన్నంనాయుడు, యడ్ల సురేష్ నాయుడు ఆధ్వర్యంలో వానప్రస్థ వృద్ధాశ్రమంలో గండి వంశీ దీప్ కేక్ కట్ చేసి, వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొంప సత్యనారాయణ, కోట నరేష్, మన్యపూరి శ్రీనివాస్, గొర్ల అప్పారావు, భరణిఖాన్ రాజు, తాతినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పలువురు టిడిపి కార్యకర్తలు హాజరై గండి బాబ్జి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేస్తా వైసీపీ మైనార్టీ సెల్ కన్వీనర్ మహబూబ్ బాషా


## అవకాశం ఇచ్చిన శైలుకు కృతజ్ఞతలు




బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ గెలుపే లక్ష్యంగా, తనకు బికేఎస్ వైసిపి మండల మైనార్టీ సెల్ కన్వీనర్ గా అవకాశం ఇచ్చినందుకు రుణపడి పార్టీ బలోపేతం కోసం పని చేస్తానని మహబూబ్ భాషా అన్నారు. బికేస్ వైసిపి మండల మైనార్టీ సెల్ కన్వీనర్ గా ఎంపికైన భాష మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో మండలంలో మైనార్టీ సెల్ బాధ్యతలను అప్పగించడం పై సంతోషంగా ఉందన్నారు. తన ఎంపికకు కృషి చేసిన బికేఎస్ మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్ రెడ్డి, తమ ప్రియతమ నేత సింగనమల ఇంచార్జ్ డాక్టర్ సాకే శైలజనాథ్ కు రుణపడి ఉంటామని అన్నారు.

# వేంపెంట గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

## మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ





పాములపాడు సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: వేంపెంట గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ:ఈ సందర్భంగా మాజీ సర్పంచ్,గ్రామ కమిటీ అధ్యక్షులు టేకురి రామసుబ్బమ్మ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం మనది అని తెలియజేశారు.అధికారంలోకి రాగానే పెన్షన్ పెంచి ప్రతి ఇంట్లో వెలుగులు నింపిన ఏకైక ప్రభుత్వంలో మనం ఉన్నందుకు చాలా గర్వంగా ఉంది అని కొనియాడారు.పెన్షన్లు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందుతాయని వికలాంగులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు టిడిపి మాజీ సర్పంచి రామసుబ్బమ్మ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్,మొగిలి శ్రీను,బూత్ కో కన్వీనర్ సిరిగిరి ప్రసాద్ మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగపూర్ డాక్టర్ టేకూరి నాగేశ్వరావు స్పాన్సర్ చేసిన తెలుగు వారియర్స్ టీమ్ ఘన విజయం





పాములపాడు సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: పాములపాడు మండలం వేంపెంట గ్రామంసింగపూర్ తెలుగు సమాజం గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో సింగపూర్ టేకూరి నాగేశ్వరావు స్పాన్సర్ చేసిన టీమ్ తెలుగు వారియర్స్ విజేతగా నిలిచారు.ఇంత గొప్పగా విజయం సాధించి క్రీడాస్ఫూర్తిని నిలిపిన తన టీం సభ్యులను టేకూరి నాగేశ్వరావు గారు,భారతీయులు అభినందించారు.అనంతరం సింగపూర్ క్రికెట్ నేషనల్ కోచ్ సారిక ప్రసాద్ చేతుల మీదుగా క్రీడాకారుల కు ట్రోఫీని అందుకోవడం చాలా గర్వంగా ఉందని తెలియజేశారు. తెలుగు వారియర్స్ క్రికెట్ టీం మెంబెర్స్-కెప్టెన్ రామ్, మెంబర్స్- సురేష్, రామచంద్ర, శ్యామ్, వాసు, మనోహర్, సంతోష్, బాబు, రవితేజ, శేఖర్, దుర్గ, నాగేష్, కిషోర్, సతీష్ ఈ కార్యక్రమంలో పలువూరు సింగపూర్ తెలుగు సమాజం మాజీ అధ్యక్షులు,తణుకు ఎమ్మెల్యే అరిమెల్లి రాధాకృష్ణ మేడ్చల్ మల్లారెడ్డి ,జబర్దస్త్ టీమ్స్,ఢీ యశ్వంత్ టీం, సింగర్స్ , రాజకీయ నాయకులు, సినీ తారలు,సెలెబ్రిటీలు అందరు పాల్గొని సింగపూర్ తెలుగు సమాజానికి మా యొక్క సహకారం ఎల్లపుడు ఉంటుందని నిరూపించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

## కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న మండల అధికారి ఎంవి రాజు





పాములపాడు సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: పాములపాడు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి పంపిణీ చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎం వి ఎన్ రాజు సచివాలయ సిబ్బందికి సూచించారు మండలంలోని జూటూరు తుమ్మలూరు రుద్రవరం గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్లను లబ్ధిదారులకు త్వరితగతిన అందజేస్తూ వారి ఇంటి దగ్గరికి వెళ్లి ఇవ్వాలని అక్కడే ఉన్న సిబ్బందికి సూచించారు దాదాపుగా ఒకటే రోజు 90 శాతం పైగా పింఛన్లను పంపిణీ చేయాలన్నారు లబ్ధిదారులతో మర్యాదగా మలుచుకోవాలని ముఖ్యంగా దివ్యాంగులు వృద్ధులతో సానుభూతి చూపిస్తూ పింఛన్లను పంపిణీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ విఆర్ఓ హుస్సేన్ తుమ్మలూరు సర్పంచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

# వారసత్వం భూములకు పట్టాలు ఇవ్వాలి

## మంచాల గ్రామ రైతులు మొర



మంత్రాలయం ప్రతినిధి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్ : వారసత్వం భూములకు పట్టాదారు పాస్ బుక్ లు ఇవ్వాలని స్థానిక రైతులు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు మొర పెట్టుకున్నారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సుమారు 10 మంది రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు కామాటి రాఘన్న గనేకంటి సున్నం రఘు లు మాట్లాడుతూ కొందరి రెవెన్యూ అధికారుల నిర్వాకం వల్ల అనుభవంలో ఉన్న భూములకు ఇంత వరకు పాస్ బుక్ లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై సబ్ కలెక్టర్ ను కలిసి విన్నవించినట్లు చెప్పారు. మా పెద్దల కాలం నుంచి ఇప్పటికీ సంబంధించిన భూములను మేమే సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. మావి ఇనాం భూములు కాదని మా పెద్దలు ఎవరికీ వ్రాసి ఇవ్వలేదని అలాంటి రుజువులు ఉంటే చూపాలని లేని పక్షంలో వదలాలని సూచించారు. 1970 లో రెడ్లు కరణాల పాలనలో రైతులైన మా పెద్దలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భూ సర్వే చేసి ఎఫ్ ఎల్ ఆర్ ను తయారు చేశారని తెలిపారు. గతంలో ఎఫ్ ఎల్ ఆర్ ను ఎవరు తయారు చేశారని, ఏ ఆధారాలతో తయారు చేశారని తహసీల్దార్ ను ప్రశ్నించగా జిల్లా సర్వే అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ తయారు చేసి ఇచ్చినట్లు ఆమె తెలిపారన్నారు. ఆయన్న కూడా కలిపి ఏ ఆధారాలతో ఎఫ్ ఎల్ ఆర్ ను తయారు చేశారని వివరణ కోరగా భూమి మీద వేసిన పంటల ఆధారంగా గానీ లేదా పట్టా గానీ లేదా మజ్కూరి వంటివి ఉన్నా కూడా రైతులకు చెందుతాయని విలేజ్ సెటిల్ మెంట్ అధికారి లేదా అసిస్టెంట్ సెంటిమెంట్ అధికారి వద్ద కానీ తయారు చేసిన ఎఫ్ ఎల్ ఆర్ రెవెన్యూ శాఖ స్వాధీనంలో ఉంటాయని పేర్కొన్నారని తెలిపారు. కానీ ఇలాంటివేమీ లెక్క చేయకుండా 2006 లో అప్పటి తహసీల్దార్ ద్వారా మా భూముల పై పట్టాదారు పాస్ బుక్ లు పొందారని ఆరోపించారు. 1975 లోనే ఫారం 5 నోటీసులు ప్రభుత్వ నుండి ఇచ్చిన ఆధారాలతో పాటు ఈసీలు గుత్తా రసీదులు రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నప్పటికీ అధికారులు మాత్రం శ్రీ మఠం భూములే అని చెప్పడం విడ్డూరంగా ఉందని ఇప్పటికైనా అధికారులు సంభందిత రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోయ మేకల వెంకటేష్ మాజీ ఎంపిటిసి వీరేష్, పేగుల తిమ్మయ్య, మాజీ డీలర్ గనేకంటి సున్నం రాఘు, గురురాజ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



యాడికి సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షతన రైతుల కోరికల దినోత్సవం సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ఓబిరెడ్డి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రాముడు యాదవ్ , సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారు. పాలకులు అధికారంలోకి రాకముందు రైతే రాజు రైతు లేనిదే రాజ్యము లేదు అనిగొప్ప,గొప్పమాటలు చెప్పడం అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన అ మాటలుఅన్ని నీటి మూటలుగా మారుతున్నాయి అందువలన రైతులు ప్రతియెటా అప్పుల ఊపులో కూరుకుపోయి ఆత్మహత్యల వైపు మల్లుతున్నారు ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతున్నది ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యల పైన పూర్తిగా దృష్టి పెట్టి రైతన్న డిమాండ్లను తక్షణమే అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్ చట్టం 2022ను ఉపసంహరించాలి. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ మోటార్లకు, స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియను రద్దు చేయాలి. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ లు ప్రతి రైతుకు 20 వేల రూపాయలు సాగు సాయం వెంటనే అందించాలని, పంటలు నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం అందించాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు, అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టేలా చట్టాలు రూపొందించాలని ఏపీ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వద్దె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘువ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి ఆదినారాయణ యాదవ్, సిపిఐ నాయకులు నబి రసూల్, గరిడీ శివన్న రామ సుబ్బారెడ్డి, సురేష్ వెంకట రమణయ్య, మాబు పీరా, రమేష్ పాల్గొన్నారు.

# రేషన్ షాపులలో బియ్యం తక్కువ తూకాలపై చర్యలు తీసుకోండి

## సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం



యాడికి సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: యాడికి రేషన్ షాపులలో బియ్యం తక్కువ తూకాలు పై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జూటూరు మహమ్మద్ రఫీ, వెంకటరాముడు యాదవ్, మాట్లాడుతూ మండల కేంద్రంలోని పలు రేషన్ దుకాణాలలో డీలర్లు ఇష్టానుసారంగా బియ్యం తక్కువ తూకాలు వేస్తూ ప్రజలకు మోసం చేస్తున్నారని కొందరి రేషన్ కార్డు పై 15 బియ్యం కేజీలు వేయాల్సి ఉండగా 12 కేజీలే వేయడం జరుగుతున్నదని, ఇలా ప్రతి రేషన్ కార్డు పై మూడు కేజీలు బియ్యం తక్కువ తూకము వేస్తూ ప్రజలను మోసం చేస్తుండడంతో ఈ విషయమై రేషన్ కార్డుదారులు డీలర్లను అడగగా మాకు ప్రభుత్వ అధికారుల నుండి బియ్య%శీ% తక్కువగా సరఫరా చేస్తున్నారని కావున బియ్యం తక్కువ వేయవలసి వస్తుందని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా కందిబేళ్లు. జొన్నలు ప్రతి నెల కాకుండా మూడు నెలలకు నాలుగు నెలలకు ఒకసారి ఇస్తున్నారని అన్నారు. అదేవిధంగా జొన్నలు కేజీ తూకంతో కాకుండా డబ్బాతో కొలిచి వేస్తున్నారని ఈ విధంగా డబ్బాతో కొలిచి వేయడం వలన కిలో జొన్నలకి బదులు 800 గ్రాములు జొన్నలు వస్తున్నాయని అన్నారు. ఇటువంటి మోసపూరిత డీలర్ల పై చర్యలు తీసుకొని నిరుపేదలకు నిత్యవసర సరుకులు సక్రమంగా అందేటట్టు చూడాలని తహసిల్దార్ ప్రతాపరెడ్డి కు సిపిఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి సిపిఐ మండల సహాయ వద్దే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుళాయి రెడ్డి సిపిఐ నాయకులు గరిడి శివన్న, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఆదినారాయణ యాదవ్ పాల్గొన్నారు.

# సామాజిక సేవకులకు రాయల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘన సన్మానం





యాడికి సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: యాడికి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండలంలో విద్య ఆరోగ్య సామాజిక సేవ కార్యక్రమాలలో సేవలందిస్తున్న వారికి రాయల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పసల శ్రీధర్ వారి సేవలను గుర్తించి సన్మానం చేయడం జరిగింది. ఫీజికల్ డైరెక్టర్ సంజీవరాయుడు ని సన్మానిస్తూ 10 వేల రూపాయలు చెక్కును అందించడం జరిగినది. యోగ శిక్షకుడు అయిన గరిడి శివన్న ని, మే ఐ హెల్ప్ యూ ప్రసిడెంట్ బండారు బాలకృష్ణ ని, ధ్రువ నారాయణని, కోన రోడ్ లో వృద్ధాశ్రమం నిర్వహిస్తున్న వెంకట రాముడు ని, గతంలో చందన హై స్కూల్ నందు పనిచేసిన సంజీవరాయుడు ని సన్మాని%శీ%చడం జరిగినది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతా రామాంజనేయులు అధ్యక్షకత వహించడం జరిగినది. ఎంఈఓ కాశప్ప , రాయల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసులు, శశిధర్, ఆనంద్, బండారు బాల మొదలైన గ్రామ పెద్దలు,శ్రీనివాసుల యాదవ్, రవికుమార్,నాగన్న,మంజులవాణి, శ్రీదేవి,మెదలగు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

# కొత్త పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీడీవో గీతావాణి



ఆస్పరి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం భర్త చనిపోతే వెంటనే ఆ పింఛను భార్యకు వచ్చేటట్లు చేయడం.. మంచి కార్యక్రమమని అలాంటి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆస్పరి మండలం హలిగెర గ్రామంలో కొత్త పింఛను పంపిణీ చేసిన ఎంపీడీవో గీతా వాణి , గ్రామ సర్పంచ్,మండల కన్వీనర్ పరమరెడ్డి, ఎంపీటీసీ రహంతుల్లా, ప్రసాద్ రెడ్డి, మబు మాజీ ఎంపీటీసీ జేమ్స్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రధాన ఉపాధ్యాయులుని సస్పెండ్ చేయాలి

## ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్







ఆస్పరి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆస్పరి మండలం కైరుప్పల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 2 నెలల నుంచి నిలువ చేసి ఉంచిన పాడైపోయిన గుడ్లను బయటకు తీసుకొచ్చి పగలగొట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ ఏఐఎస్ఎఫ్ మండల కోశాధికారి వీరాంజనేయులు సిపిఐ పార్టీ గ్రామ ఉప సర్పంచ్ వెంకటేష్ గారు మాట్లాడుతూ ఆస్పరి మండలం కైరుప్పల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు అయినా లింగన్న గారు విద్యార్థులకు పౌష్టిక ఆహారం పెట్టక అవినీతి అక్రమాలకు పాల్పడుతు రెండు నెలల నుండి విద్యార్థులకు గుడ్లను ఇవ్వకుండా నిలువ చేశారు. ఆ నిల్వ ఉంచిన గుడ్లు పురుగులు పట్టి చెడు వాసన వస్తున్నాయి అయినా కూడా వాటిని పారి వేయకుండా నిలువ చేసుకొని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు దీనిపైన వెంటనే ఉన్నత అధికారులు స్పందించి లింగన్న గారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి యువజన సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో విద్యార్థులను యువతను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల సహాయ కార్యదర్శి వీరేష్ ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శులు సురేష్ రాఘవేంద్ర ఏఐటియుసి నాయకులు పరమేష్ శ్రీనివాసులు బాలు హుసేని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోండి

## చిన్నపిల్లల డాక్టర్ సత్యనారాయణ రెడ్డి

పత్తికొండ సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: పత్తికొండ కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ లోని చిన్నపిల్లల డాక్టర్ సత్యనారాయణ రెడ్డి వాతావరణ మార్పుల వల్ల వచ్చే టైఫాయిడ్ డెంగ్యూ మలేరియా వంటి జ్వరాలపై పిల్లలు మరియు తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మాట్లాడుతూ ఈ సీజన్లో వచ్చే దగ్గు జలుబు తో పాటు అధిక జ్వరం వచ్చినట్లయితే వెంటనే ప్రభుత్వ ని సంప్రదించాలని అవసరమైతే రక్త పరీక్షలు నిర్వహించి వాటికి తగిన వైద్యం అందిస్తామని ఆయన తెలిపారు. ఇంటి పరిసరాలు బ్లీచింగ్ పోరాటాలు కావాలని అన్నారు జ్వరం ఉన్న పిల్లలతో పక్క వారు సామాజిక దూరం పాటిస్తూ వేడి నీటిని తీసుకోవడం మరియు కొన్ని నియంత్రణ పాటించడం వల్ల ఆ వ్యాధి రాకుండా చేయొచ్చని అన్నారు.. 6నెలల పిల్లలు నుండి 5సంవత్సరాల పిల్లల కచ్చితంగా ఫ్లూ అనే వ్యాక్సిన్ చేపించుకోవాలి అని అన్నారు.. అలాగే తాను పనిచేసిన ఈ రెండు సంవత్సరాలలో ఒక్క పిల్లవాణ్ణి కూడా వేరే హాస్పిటల్ కి రిఫర్ చేయలేదని ఆయన అన్నారు ప్రస్తుతం ఇక్కడ ఒక రోజుకు 160 ఓపీలు వస్తున్నాయని అన్నారు.. అలాగే గతంతో పోలిస్తే ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలు



ఉన్నాయని అప్పుడే జన్మించిన పురిటి పిల్లలకు ఫోటోథెరపీ వంటి పరికరాలు ఉన్నాయని తల్లిదండ్రులు వేరువేరు పట్టణాలలో తిరిగి ఇబ్బంది పడకుండా ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు... రాబోయే రోజుల్లో ప్రభుత్వ సహకారంతో పురిటి పిల్లలకు సపరేటు వార్డు ఉంటే మరింత వైద్యం అందించవచ్చు అని తెలిపారు.... పత్తికొండ పట్టణవాసులు హాస్పిటల్ వైద్య సిబ్బంది మాట్లాడుతూ సార్ కి డ్యూటీ లేని అర్ధరాత్రి సమయంలో కూడా అత్యవసరమైతే వచ్చి వైద్య సేవలు అందించేవాడని ఇలాంటి డాక్టర్ పత్తికొండ రావడం చాలా



ఆనందంగా ఉందని అన్నారు.

# హెచ్ఐవి/ ఎయిడ్స్ నివారణ అవగాహన






కోసిగి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: కోసిగి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటెన్సిఫైడ్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ ( క్యాంపెయిన్, హెచ్ఐవి /ఎయిడ్స్ నివారణ అవగాహన మరియు కార్యక్రమము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ కర్నూలు జిల్లా , ఆర్డిప్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లో స్టూడెంట్స్ కు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించడం జరిగింది.... ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,%ూ=ు% మందులు, %ూ్రాూాజూ ఖజూజూ% ,టోల్ ఫ్రీ నెంబర్ 1097, మాదకద్రవ్యాల వాడకం గూర్చి తెలుపుతూ అవగాహన కార్యక్రమమని ప్రాజెక్ట్ మేనేజర్ మాలిక్ , ప్రిన్సిపాల్ టి. లక్ష్మీ దేవి మరియు డాక్టర్ కిరిటి వైద్య అధికారి ముఖ్య ఆదితులు గా పాల్గొనడం జరిగింది....ఆర్డిప్ సిబ్బంది రంగన్న, యెర్రిస్వామి , ఉగేంద్ర దేవి, భవానీ, మరియు ఈశ్వరమ్మ సి హెచ్ ఓ , హేమ రెడ్డి సి హెచ్ ఓ , మల్లికార్జున హెల్త్ అసిస్టెంట్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్డీవో సమస్యల పరిష్కార వేదికకు 8 అర్జీలు



రేపల్లె సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో సోమవారం ఆర్డీవో ఎన్ రామలక్ష్మి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామ కాపురస్తులైన మాచర్ల మాధవరావు అనువారు వారి వీధినకు సిసి రోడ్డు మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ ఆర్డీవో ఎన్ రామలక్ష్మి కి అందజేశారు అందజేశారు. చెరుకుపల్లి మండలం కొండపల్లి గ్రామ నివాసి అయిన ఏమినేని వెంకటేశ్వరరావు అనువారు చెరుకుపల్లి మండలం నడింపల్లి గ్రామంలో నిర్వహించిన తన భూమి విస్తీర్ణం తగ్గిందని కావున భూమిని మరల రీ సర్వే చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ. చెరుకుపల్లి మండలం పొన్నపల్లి గ్రామ నివాసి అయిన ఏమినేని వెంకటేశ్వరరావు అనువారు తన భూమికి రహదారి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ. రేపల్లె మున్సిపాలిటీ నుండి పమిడిమల కోటేశ్వరరావు అనువారు వారికి వికలాంగుల పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ. రేపల్లె మండలం పేటేరు గ్రామ కాపరిస్తులైన బేతపూడి ఏసు పాదం అనువారు ఇంటి నివసన స్థలముల మధ్య గల డొంక సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ. రేపల్లె మండలం నల్లూరి గ్రామ కాపరిస్తులైన నిడమోలి వెంకటేశ్వరరావు అనువారు వారి భూములకు మధ్య గల పంట కాలవ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ. భట్టిప్రోలు మండలం పెదలంక గ్రామ నివాసి అయిన కారుమూరు భీమయ్య అనువారు తనకు గల భూమిని వేరొకరు ఆక్రమణ చేసుకుని ఉన్నారని సదరు తన భూమిని తనకు ఇప్పించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ. రేపల్లె మండలం చోడా యిపాలెం గ్రామ ప్రజలు మరియు జై భీమ్ యూత్, పిరాట్లంక అనువారు చోడాయపాలెం గ్రామం నుండి లంకెవాని దిబ్బ గ్రామములకు మధ్య గల గ్రామములన్ని కలిపి ఒక మండలమును ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ఒక అర్జీ అందచేశారు.

# సువ్వపాడు గ్రామానికి సీసీ రోడ్డు

## రహదారి సౌకర్యం శాంక్షన్ చేయాలి

## గ్రామస్తులు





జి మాడుగుల ఆగస్టు 30 యువతరం న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా జిమడుగుల మండలం వంజరి పంచాయితీ సువ్వపాడు స్థానిక గ్రామస్తులు ఆవేదన చెందుతూ ఎందరికో అధికారులకు మా గ్రామంలో సిసి రోడ్డు. లేవని అధికారులకు తెలియజేసినప్పటికిని పట్టించుకోవటం లేదంటూ సువ్వపాడు స్థానిక గ్రామస్తులు తమ ఆవేదనను తెలియజేశారు ఇప్పటికైనా మా గ్రామాన్ని గుర్తించి సిసి రోడ్డు శాంక్షన్ చేసి ఇవ్వాలని కోరారు వర్షం పడితే చాలు గ్రామమంత బురద బురదగా ఇంటి నుంచి బయటికి రావటానికి కూడా కష్టతరంగా ఉంటుంది. ఎక్కడ చూసినా బుధతో మా గ్రామమంతా నిండు ఉంటుంది గనుక వెంటనే మా సువ్వపాడు గ్రామానికి సీసీ రోడ్డు శాంక్షన్ చేసి ఈ కష్టం నుండి గట్టెక్కిస్తారని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నాను. అని గ్రామస్తులు స్త్రీలు పురుషులు కొరారు అలాగే తాడిపాలెం గ్రామం నుంచి సువ్వపాడు గేదల బంధ బలిజిపేట గ్రామం వరకు సుమారు ఐదు కిలోమీటర్లు దూరం ఉంటుంది. నెలవారి రేషన్ తెచ్చుకోవడానికి కూడా మా రెండు గ్రామా ప్రజలు ప్రధాన రహదారి అదే కావడంతో రోడ్డు సౌకర్యం బాగో లేకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతూ నెలవారి డిపో రేషన్ తే చ్చుకుంటున్నాం. అని గ్రామస్తులు అన్నారు. వర్షాలు మాటిమాటికి కురుస్తూ ఉండడంతో గేదల బంధ బల్జి పేట మధ్య పెద్ద కాలువ ఉంది. రోజుగ వర్షాలు కురుస్తూ ఉండటం వల్ల వరద నీరు పొంగి ఉండటంతో మా రెండు గ్రామాల ప్రజలు రాకపోకలు లేక వారపు సంతకు కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉన్నాము గనుక వెంటనే జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పందించి తాడిపాలెం గ్రామము నుంచి సువ్వపాడు గేదల బంధం బలిజిపేట వరకు తారు రోడ్డు సాంక్షన్ చేసి కాలువలో బ్రిడ్జి నిర్మించి మా రెండు గ్రామ ప్రజలకు విముక్తిని ఇవ్వాలని కోరారు. గర్భిణి స్త్రీలను హాస్పటల్ తీసుకెళ్లడానికి కూడా మా గ్రామం నుండి డోలిమతలు తో అంబులెన్స్ ఉన్నచోట వరకు తీసుకెళ్ల వలసి వస్తుంది. రహదారి సౌకర్యం లేక వారపు సంతకు వెళ్లి నెలవారి సరుకులు తెచ్చుకోలేక ఎన్నో ఇబ్బందులు పడి బ్రతుకుతున్నామంటూ స్థానిక గ్రామస్తులు ఆవేదన చెందారు. ఇప్పటికైనా మా బాధను అర్థం చేసుకుని తారు రోడ్డు మంజూరు చేసి అధికారులు మాకు న్యాయం చేయాలని సువ్వ పాడు గ్రామస్తులు పాంగి ,మల్లేష్ పాంగి వెంకట్, కొర్ర సన్యాసి రావు, మర్రి శ్రీను, కొర్ర సోమేశ్వరావు కోరారు.

# బాధిత కుటుంబాలను వెంటనే ఆదుకోవాలి





ఆస్పరి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: చిగలి గ్రామంలో జరిగిన విషాద సంఘటనలో 6 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఆరోజు చిన్నారుల తల్లిదండ్రులను పరామర్శించడానికి,( డీఈఓ) సార్ డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గారు రావడం జరిగింది. డీఈఓ సార్ తో మాట్లాడగ వాళ్లకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం వచ్చేలా చూస్తామని, ప్రభుత్వం వారికి నివేదిక పంపుతామని చెప్పడం జరిగింది. కచ్చితంగా వీళ్లకు పరిహారంమందేలా చేస్తానని చెప్పడం జరిగింది. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ సార్ నీ కలిసి విన్నవించడం జరిగింది. కలెక్టర్ సార్ కి వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది, కలెక్టర్ సార్ గారు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించామని వాళ్లకు కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని చెప్పడం జరిగింది. అదేవిధంగా హై స్కూల్ కి కాంపౌండ్ వాల్ కూడా లేదని, హై స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసేలా చూడాలని కలెక్టర్ సార్ గారికి విన్నవించడం జరిగింది. వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగింది, కలెక్టర్ సార్ గారు దీనిపై కూడా స్పందించి వెంటనే పి ఆర్ డిపార్ట్మెంట్ అధికారులను పిలిచి వెంటనే హై స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

# రాంపల్లి గ్రామంలో పింఛన్ల పంపిణీ చేసిన టిడిపి మండల కన్వీనర్ ఆర్. తిరుపాల్ నాయుడు




తుగ్గలి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: తుగ్గలి మండలం పెండేకల్ ఆర్ఎస్ లో టిడిపి మండల కన్వీనర్ ఆర్. తిరుపాల్ నాయుడు ఆధ్వర్యంలో పత్తికొండ శాసన సభ్యులు కేఈ శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం వితంతువులకు,వృద్ధులకు వివిధ రకాల పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ ఆర్.తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒకటో తేదీని వివిధ రకాల పెన్షన్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పెండేకల్ ఆర్ఎస్ లో పింఛన్ల పంపిణీ చేసిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి, టిడిపి మాజీ సర్పంచ్ మసాలా శ్రీనివాసులు



తుగ్గలి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: తుగ్గలి మండలం పెండేకల్ ఆర్ఎస్ లో టిడిపి మాజీ సర్పంచ్ మసాలా శ్రీనివాసులు ఆధ్వర్యంలో పత్తికొండ శాసన సభ్యులు కేఈ శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం వితంతువులకు,వృద్ధులకు వివిధ రకాల పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ సర్పంచ్ మసాలా శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒకటో తేదీని వివిధ రకాల పెన్షన్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పండ్ల మొక్కలను పంపిణీ చేసిన ఎంపీడీవో విశ్వ మోహన్, ఏపీవో హేమ సుందర్....



తుగ్గలి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: మండల కేంద్రమైన తుగ్గలి ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం ఎదుట రైతులకు పండ్ల తోటల పెంపకం పై మొక్కలను ఎంపీడీవో విశ్వమోహన్ సోమవారము పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో విశ్వ మోహన్ మాట్లాడుతూ రైతులు హార్టికల్చర్లను అలవాటు చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హార్టికల్చర్ కు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ప్రతి ఒక్క రైతు తమ పొలాలలో పండ్ల మొక్క ల నాటాలని ఆయన కోరారు. ఇప్పటికే చాలామంది రైతులు పండ్ల మొక్కలను నాటడానికి సిద్ధంగా ఉన్నారని అందుకే రాజమండ్రి నుంచి వివిధ రకాల పండ్ల మొక్కలను ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ హేమచందర్ టెక్నికల్ అసిస్టెంట్లు రాజశేఖర్, రామకృష్ణ, చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్లు సీనియర్ మేటిలు చంద్ర, పాల్గొన్నారు.

# మహానేత దివంగత వైఎస్ఆర్ గారి 16వ వర్ధంతి



తుగ్గలి సెప్టెంబర్ 1యువతరం న్యూస్: తుగ్గలి లో మంగళవారం ఉదయం 9:30గంటలకు వైయస్సార్ విగ్రహం వద్ద జరిగే వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు శ్రీదేవమ్మ ముఖ్య అతిథులుగా హాజరైతున్నట్లు వైయస్సార్సీపి మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి తెలిపారు. కావున మండలానికి సంబదించిన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ అభిమానులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ అట్లా గోపాల్ రెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ పత్తికొండ పట్టణంలోనే స్వగృహంలో కార్యకర్తల కోసం అందుబాటులో ఉంటారు.

# ఉల్లి రైతులకు మద్దతు ధర ఇవ్వాలని సిపిఐ రాస్తారోకో




కోడుమూరు సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించాలని ,ఉల్లి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కోడుమూరు పట్టణంలోని కోట్ల సర్కిల్లో రైతులు ఉల్లిగడ్డలను పారబోసి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం కార్యదర్శి కుళాయిల రాముడు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిపిఐ సీ నియర్ నాయకులు కృష్ణ, మండల కార్యదర్శి రాజు, పట్టణ కార్యదర్శి , ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు శేష్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఉల్లి పంట చేతికి వచ్చి మద్దతు ధర లేకపోవడం వల్ల రోడ్లపైనే ఉల్లిగడ్డలను పారవేశారని ,ఉల్లి రైతులకు కనీసం మద్దతు ధర 3000 రూపాయలు ప్రభుత్వం కల్పించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు రంగస్వామి మరియు పలువురు రైతులు తమ నిరసన వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

## రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్





కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: రైతులకు ఎల్లప్పుడూ అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఉల్లి రైతులతో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఉల్లి రైతులు తీసుకొచ్చిన దిగుబడులను పరిశీలించి వారితో మాట్లాడారు. ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామస్తులు ఆంజనేయులు, ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట గ్రామస్తులు చిన్న నరసన్న, గోనెగండ్ల మండలం ఆల్వాల్ గ్రామస్తులు రామాంజనేయులు మొదలగు రైతులతో వారు పండించిన ఉల్లిని పరిశీలించి వారితో వారి దిగుబడులు ఏ విధంగా వచ్చినది అడిగి తెలుసుకున్నారు వారు ఎంత ఖర్చు పెడితే ఎంత ఉల్లి దిగుబడి వచ్చినది వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడు తూ అధిక వర్షాల వల్ల పంట నష్టం చాలా ఉన్నదని, దిగుబడి తగ్గిపోయినదని కావున మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇంకా సాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ వారితో మాట్లాడుతూ... గత మూడు రోజులుగా రైతులు తమ ఉల్లి పంటను కర్నూలు మార్కెట్ యార్డుకు తీసుకురావడం, వారు పడుతున్న ఇబ్బందులను గమనించడం జరిగిందని వెంటనే అధికారులతో మాట్లాడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ విషయం తీసుకుని వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు అండగా నిలబడాలని నిశ్చయించినదని తెలిపారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని క్వింటాలుకు 1200 రూపాయలు చొప్పున మార్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఆదేశించి ఈరోజు నుండి కొనుగోలు ప్రారంభించినట్లు మంత్రి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఇబ్బంది పడకూడదని, నష్ట పోకూడదు అన్న ఉద్దేశంతో ప్రభుత్వం స్వతహాగా ముందుకు వచ్చి కేజీ 12 రూపాయలు చొప్పున కొనడానికి నిశ్చయించి ఈ రోజు నుండి కొనుగోలు ప్రారంభించిందని రైతులకు తెలియజేశారు. ఇటువంటి మంచి పనులు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని, ఇది కేవలం ఆయనకే సాధ్యం అని మంత్రి టి.జి. భరత్ రైతులకు తెలియజేశారు. రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోటానికి అధికారులతో సహకరించాలని, మెత్తబడిన ఉల్లిని వేరు చేయాలని కోరారు. రైతులు తమ ఆధార్ కార్డును, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఈపాస్ రిసిప్ట్ మొదలగునవి అధికారులకు ఇచ్చినట్లు అయితే ఒక వారం లోపల మీ ఉల్లి డబ్బులు మీ బ్యాంక్ అకౌంట్ లో జమ చేయబడుతాయని కావున రైతులు సహకరించాలని మంత్రి కోరారు. ఈ పర్యటనకు కడప జేడీ మార్కెటింగ్ రామాంజనేయులు, డిప్యూటీ డైరెక్టర్ లావణ్య,కర్నూలు మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోల్కొండ హజ్మత్ బీ, వైస్ చైర్మన్ శేషగిరి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు మరియు కార్పొరేటర్ పరమేష్ పాల్గొన్నారు.

# జిల్లాలో సెప్టెంబర్ మాసంలో 2,39,256 మందికి రూ.103.88 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

## లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు కలెక్టరేట్ సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద సెప్టెంబర్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 39 వేల 256 మంది పెన్షన్ లబ్దిదారులకు రూ.103.88 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా స్థానిక ఖండేరి వీధిలో జయ లక్ష్మన్న, రోహిణి కుమార్, జయరాం రెడ్డి, రంగస్వామి, చంద్రశేఖర్, శ్రీలత లకు వృద్ధాప్య పెన్షన్, కాంతా మణి కి ఒంటరి మహిళ పెన్షన్, అబ్దుల్ అజీద్, షఫీ ఉల్లా, సౌమ్య లకు వికలాంగుల పెన్షన్, సైక్ ఆలిమా, లక్ష్మీకాంతమ్మ లకు వితంతువు పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ జిల్లా కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి వచ్చి అందిస్తున్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వారు నివాసం ఉంటున్న ఇళ్ళు సొంతమా లేదా అద్దెకు ఉంటున్నారా అని అడిగి తెలుసుకొని అద్దె ఇళ్లు అయినట్లయితే ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తనకు అంగవైకల్యం ఉందని, పెన్షన్ శాంక్షన్ చేయించాలని ఒక మహిళ కలెక్టర్ దృష్టికి తీసుకొని, ఆమె దరఖాస్తు తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ ఫ్రీడం ప్లాన్ ఆఫర్ సెప్టెంబర్ 15 వరకు పొడిగింపు




కర్నూలు టౌన్ సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: బిఎస్ఎన్ఎల్ గత నెల ఆగస్టు లో స్వాతంత్ర్య దినోత్సవాలలో భాగంగా ప్రవేశపెట్టిన ఫ్రీడమ్ ప్లాన్ గడువు ను సెప్టెంబర్ 15 వరకు పొడిగించిందని, కర్నూలు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఫ్రీడమ్ ప్లాన్ లేదా ఆజాది కా ఆఫర్ ద్వారా వినియోగదారులకు ఉచితంగా 4 జి సిమ్ ను ఇస్తూ కేవలం రూ .1/ – రీచార్జ్ ద్వారా 30 రోజులపాటు ప్రతిరోజు 2 జిబి డేటా, అపరిమితమైన వాయిస్ కాల్స్ మరియు 100 ఎస్ఎంఎస్ లు పొందవచ్చుని బీ ఈ ఆఫర్ కొత్తగా సిమ్ తీసుకునే వారికి మరియు బిఎస్ఎన్ఎల్ కు పోర్ట్ అయ్యే వారికి వర్తిస్తుందని తెలిపారు. గత నెల ఆగస్టు నెలలో ప్రవేశపెట్టిన ఈ ఆఫర్ ఆగస్టు 1నుండి ఆగస్టు 31 వరకు ఉండేదని , వినియోగదారుల నుండి వస్తున్న అధిక డిమాండ్ కు అనుగుణంగా ఈ గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించడం జరిగిందనిబీ కావున వినియోగదారులు దగ్గర్లో ఉన్న బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల సేవా కేంద్రము లేదా రిటైలర్ను సందర్శించి ఈ ఆఫర్ ను పొందగలరు అని ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి రమేష్ తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు



కర్నూల్ రూరల్ సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ప్రజలు సంతోషం గా ఉన్నారు అని పాణ్యం మ్మెల్యే గౌరు చరితా రెడ్డి అన్నారు. సోమవారం కర్నూల్ నగరం లో ని 28వ వార్డులో లక్ష్మీపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి



దివ్యాంగులకు, వృద్ధులకు,వితంతువులకు పెన్షన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వం లో పెన్షన్ పంపిణీ లబ్ధిదారులకు చేరేది కాదని తెలిపారు ఇప్పుడు నేరుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రంలోపు 95% పెన్షన్ పంపిణీ పూర్తవుతుందని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. అనంతరం 28వ వార్డు ఇంచార్జ్ పుల్లారెడ్డి మాట్లాడుతూ... ఓటమి ప్రభుత్వం లో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే 28వ వార్డు లక్ష్మీపురంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు ఇప్పటికే 50 శాతం పనులు పోతాయి త్వరలో 100% అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కల్లూరు టౌన్ ప్రెసిడెంట్ మురళీమోహన్, టిడిపి సీనియర్ నాయకులు రాధాకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళా వ్యతిరేక పాలన నడుస్తుంది






కర్నూల్ విద్య సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: రాష్ట్రంలో మహిళా వ్యతిరేక పాలన నడుస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, కల్పలతా రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి మండిపడ్డారు. సోమవారం ఉదయం కర్నూలు నగరంలోని ఎస్వీ కాంప్లెక్స్ లో ఐదు జిల్లాల మహిళ అధ్యక్షురాలు, ప్రజా ప్రతినిధులతో వారు సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో మహిళ సాధికారత పాలన సాగితే, బాబు హయంలో మద్యం సాధికారత పాలన నడిస్తున్నారని వారు విమర్శించారు. మహిళ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, నిరుద్యోగ భృతి తోపాటు ఆడబిడ్డ నిధికి అందిస్తామని చెప్పి చంద్రబాబు పంగానాలు పెట్టారని ఆమె ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో మహిళ రక్షణ కరువైదని అనేక అకృత్యాలు కొనసాగిస్తున్నాయని వారు విమర్శించారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతూ గ్రామ గ్రామాన బెల్టు షాపులతో మద్యాంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందని వారు తెలిపారు. మహిళ సాధికారత పాలన రావాలంటే మహిళలను చైతన్యం కావాలని రానున్న ఎన్నికలల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకొనేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పత్తికొండ శ్రీదేవి పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను సీరియస్ గా తీసుకోవాలి

## వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు నాణ్యతగా పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు కలెక్టరేట్ సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: ప్రజల సమస్యలను సీరియస్ గా తీసుకోవాలని, వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ప్రజల సంతృప్త స్థాయిలు పెరిగేలా అర్జీల పరిష్కారం ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీలను పరిష్కరించే సమయంలో అర్జీ దారునితో వ్యక్తిగతంగా మాట్లాడితే నాణ్యతగా పరిష్కారం ఉంటుందని సూచించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీల నాణ్యతను ఆడిట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 12, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, హౌసింగ్ పీడీ, డి ఆర్ డి ఏ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డి కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఓ, భూగర్భజల శాఖ డిప్యూటీ డైరెక్టర్ అందించిన సేవలు శ్లాఘనీయం

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా







కర్నూలు కలెక్టరేట్ సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: పదవీ విరమణ చేసిన సిపిఓ, భూగర్భజల శాఖ డిప్యూటీ డైరెక్టర్ అందించిన సేవలు శ్లాఘనీయం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రశంసించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఓ గా పదవీ విరమణ చేసిన హిమ ప్రభాకర్ రాజు భూగర్భ జల శాఖ శాఖ డిడి శ్రీనివాసరావు గార్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని తెలిపారు.. అయితే సర్వీస్ లో ఎంతవరకు ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాం, ఎంత మందికి సహాయం చేశాం అన్నదే ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అంశంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, భూగర్భజల శాఖ డిడి శ్రీనివాసరావు ఇద్దరూ సమర్థవంతంగా తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించారని కలెక్టర్ పేర్కొన్నారు.. సిపిఓగా హిమ ప్రభాకర్ రాజు జిల్లా, నియోజకవర్గ విజన్ ప్లాన్లతో పాటు జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించారని, అలాగే పి 4 పాలసీ అమలులో విజయం సాధించారని కలెక్టర్ ప్రశంసించారు..అలాగే భూగర్భ జల శాఖ డిడి శ్రీనివాసరావు హయాంలో కరవు జిల్లా అయిన కర్నూలు జిల్లాలో భూగర్భ జల స్థాయిని 7.80 మీటర్ల లో ఉండడం అభినందనీయం అని, ఇద్దరు అధికారులు మంచి సేవలు అందించారని కలెక్టర్ ప్రశంసించారు. పలువురు జిల్లా అధికారులు ఇద్దరు అధికారులతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకుంటూ వారు అందించిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ చేసిన సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, భూగర్భ జల శాఖ డిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ ఉద్యోగ జీవితంలో సహకరించిన జిల్లా కలెక్టర్లకు జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇద్దరు అధికారులను జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సి వెంకటనారాయణమ్మ, పిడి హౌసింగ్ చిరంజీవి, జడ్పి సీఈవో నాసర రెడ్డి, సెట్కూరు సీఈవో వేణుగోపాల్, డ్వా మా పిడి వెంకటరమణయ్య, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, మైనింగ్ డిడి రవిచంద్, డిఎస్ఓ రఘువీర్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, గ్రౌండ్ వాటర్ డిడి సన్నన్న, సిపిఓ భారతి, డిటిసి శాంత కుమారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ కుమార్, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, డిడి సోషల్ వెల్ఫేర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతులు నష్టపోకుండా కొనుగోళ్లు నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు కలెక్టరేట్ సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: ఉల్లి రైతులు నష్టపోకుండా కొనుగోళ్లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పర్యటించి, ఉల్లి కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లి రైతులు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ ద్వారా క్వింటాల్ ఉల్లి పంటను రూ.1200/- లకు కొనుగోలు చేస్తున్నామన్నారు. మార్కెట్ యార్డ్ కు వచ్చిన ఉల్లి పంటను క్వింటాల్ రూ.1200/- లకు కొనుగోలు చేయాలని కలెక్టర్ మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు.. మార్కెటింగ్ ఏడి నిర్దేశించిన ఇండెంట్ ప్రకారం రైతు బజార్లకు ఉల్లిని తరలించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు మిగిలిన నిల్వలను గో డౌన్ లో ఉంచి అవసరం బట్టి ట్రాన్స్పోర్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు.. ఇప్పటివరకు ఎంత ట్రేడింగ్ చేశారనే వివరాలను కలెక్టర్ మార్కెట్ యార్డ్ సెక్రటరీ, మార్క్ ఫెడ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు..అక్కడే ఉన్న ఉల్లి రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఒక ఉల్లి రైతు కూడా నష్ట పోకూడదనే రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ ప్రక్రియ సెప్టెంబర్ మాసంలో కూడా కొనసాగించడం జరుగుతుందన్నారు. కావున రైతులు పంట కోతకు వచ్చేవరకు తమ పొలంలో ఉంచి గడ్డ మంచి సైజుకు వచ్చిన తరువాత కోత మొదలు పెట్టాలని, మరియు ఉల్లి గడ్డలను బాగా ఆరబెట్టుకుని మార్కెట్ కి తీసుకురావాలని కలెక్టర్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డిఎం రాజు, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో " మాతృ మరణాలపై సమీక్ష సమావేశం"



కర్నూలు వైద్యం సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.పి .శాంతికళ ఆద్వర్యం లో "మాతృ మరణాలపై సమీక్ష సమావేశం" (ఎండిఎస్ఆర్ సబ్ కమిటీ మీటింగ్ ) నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో లద్దగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము , పట్టణ ఆరోగ్యకేంద్రం గడ్డ స్ట్రీట్ పరిధిలో జూలై మరియు ఆగష్టు 2025 నెలలో సంభవించిన మాతృ మరణాల పై సమీక్ష నిర్వహించినారు. క్షేత్ర స్థాయిలోని సిబ్బంది ఆశా,ఆరోగ్య కార్యకర్త మరియు వైద్యాధికారులు గర్భవతులను వీలైనంత తొందరగా గుర్తించి వారికి సరైన సమయంలో సమయానుసార వైద్య సేవలు అందించినట్లయితే తల్లుల మరణాల శాతం తగ్గించవచ్చని కమిటీ నిర్ధారించింది. ఒకవేళ ఆ గర్భవతులలో ( ప్రమాదకర చిహ్నాలు ) హై రిస్క్ గా గుర్తించినట్లు అయితే ఆరోగ్య కార్యకర్త, ఆరోగ్య పర్యవేక్షులతో ట్రాక్ చేసి సమీప సామాజిక ఆరోగ్య కేంద్రం , ఏరియా ఆసుపత్రులు, ప్రభుత్వ సర్వ జన వైద్య శాలలో చికిత్స అందించినట్లయితే మాతా శిశు మరణాలను తగ్గించవచ్చని, అంతే కాకుండా హై రిస్క్ గర్భవతిని కాన్పు తేదీకి మూడు రోజులు ముందుగానే ట్యాగ్ చేయబడిన ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నాగప్రసాద్ బాబు , డిసిఎచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా , డీపీఎంవో డాక్టర్ ఉమా , గైనకాలజి విభాగం నుండి ఎచ్ఓడి డాక్టర్ సావిత్రి , అనస్తీసియా విభాగం నుండి డాక్టర్ రామశివ నాయక్ , జనరల్ మెడిసిన్ విభాగం నుండి డాక్టర్ సూర్యకళ, బ్లడ్ బ్యాంకు నుండి డాక్టర్ రంగస్వామి, డిపిఎచ్ఎన్ఓ శారదామణి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ కళ్యాణ్ , డాక్టర్ సాత్వి, పిఎచ్ఎన్ మీనాక్షి , సూపర్వైసర్లు , ఆరోగ్యకార్యకర్తలు , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

## ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 17 అర్జీలు






కర్నూలు మున్సిపాలిటీ సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: నగర ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా తెలుపుతున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, టిపిఆర్ఓ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని...**

1. ఇందిరాగాంధీ నగర్ నందు తమ గృహాలకు తమ నివాస గృహాలకు కొళాయి కనెక్షన్లు ఇవ్వాలని స్థానికులు బి.రేఖ, కళ్యాణ్, జి.నాగరాజు విన్నవించారు.
2. ఎఫ్సిఐ కాలనీ శ్రీశైల దేవస్థాన ఉద్యోగుల కాలనీ డ్రైనేజీ కాలువలు, రహదారులు నిర్మించాలని స్థానికులు అశోక్ గౌడ్, రాజేష్, మల్లికార్జున, తదితరులు కోరారు.
3. స్టాంటన్ వాసవి నగర్ నందు తాగునీటి పైప్‌లైన్ లీకవ్వుతుందని, మరమ్మత్తు పనులు చేపట్టాలని కె.సుధాకర్ రెడ్డి కోరారు.
4. శ్రీనివాస్ నగర్ నందు సిసి రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎస్.జాలుద్దీన్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకపోతే కలెక్టరేట్ ను ముట్టడిస్తాం

## పట్టాలు ఇచ్చేంతవరకు దశలవారీగా ఆందోళనలు



దేవనకొండ సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకపోతే కలెక్టరేట్ ను ముట్టడిస్తామని సిపిఐ ఎంఎల్ నియోజకవర్గ కార్యదర్శి మునిస్వామి, ఐసా విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు పేర్కొన్నారు. సోమవారం దేవనకొండ తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలైన దొమ్మర జాతి,బుడగజంగాలు, జంగాల, మొండి జాతుల తో కలిసి రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ కూడు గూడు గుడ్డ లేనటువంటి నిరుపేదలు ఇంకా నిరుపేదలు గానే ఉన్నారన్నారు. మండల కేంద్రంలో దొమ్మర జాతి బుడగజంగాలు, మొండి జాతి జంగాల జాతి వారు 50 సంవత్సరాలుగా నివాసము స్థలము లేక ప్రైవేటు స్థలాల్లో దేరా వేసుకుని కూతినిచేతపట్టుకుని రోడ్డుమీద సర్కస్ ఆడుకుంటూ అడక్క తింటూ కూలి నాలి పని చేసుకుంటూ సంచార జీవనం కొనసాగిస్తూ దుర్భరమైన కఠినమైనటువంటి జీవితాన్ని అనుభవిస్తున్నారని పాలకులు గాని ప్రతిపక్ష నాయకులు గానీ వీరి సమస్యను పరిష్కరించడంలో అనేక దఫాలుగా సమస్యలు విన్నపించడం జరిగిందని వీరు దాదాపుగా 30 కుటుంబాలు పైబడి వేటు స్థలాల్లో దేరా వేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని వీరికి రేషన్ కార్డు ఓటర్ కార్డు ఆధార్ కార్డు కలిగి ఉన్నారని ఎన్నికల్లో వీళ్ళని ఓటు యంత్రాలుగా నాయకులు వాడుకుంటున్నారని వీరుకున్న న్యాయమైన సమస్యను పరిష్కరించడంలో అధికారులు,నాయకులు చొరవ చూపడం లేదన్నారు. ఈ జాతి పేదలకు ఇంటి నివాస స్థలాల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అసలైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకపోతే కలెక్టరేట్ ను ముట్టడిస్తామన్నారు. అనంతరం తహసిల్దార్ రామాంజనేయులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ, రాము, నాగరాజు , సరోజ, వెంకటేశు, మహేషు, ఈరన్న, రంగస్వామి , సురేష్, లక్ష్మి, మహాలక్ష్మి, సునీత ,సక్కుబాయి, చిన్నలలిత,రాణి ,కమలమ్మ , చిట్టి,చిన్న, శివ, కృష్ణవేణి, రూప, కందోజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 90 ఫిర్యాదులు**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ**





కర్నూలు క్రైమ్ సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 90 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) కర్నూలు ఎమ్మార్వో ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి కుర్వ ఓం సుంకన్న రూ. 2 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, గీతానగర్ కు చెందిన అరుణ ఫిర్యాదు చేశారు.

2) వాచ్ మెన్ లు , కూలీ పనులు చేసే వ్యక్తుల నుండి కర్నూలు కు చెందిన అప్సర్ భాషా చిట్టీ ల వ్యాపారం చేస్తూ రూ. 7 లక్షల 93 వేలు కట్టించుకుని మోసం చేశాడని కర్నూలు , వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన లక్ష్మీదేవి, హరికృష్ణ , పద్మావతి, వరలక్ష్మీ, మహిలక్ష్మీ లు ఫిర్యాదు చేశారు.

3) నేను పేయింటింగ్ పని చేస్తున్నాను. కాస్ ఫౌండేషన్ పేరుతో కొంగనపాడు గ్రామంలో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలు లో ఒక వ్యక్తి రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేశాడని కల్లూరు మండలం, ఉలిందకొండ గ్రామానికి చెందిన అశోక్ ఫిర్యాదు చేశారు.

4) సి. బెళగల్ మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్ లో నా కుమారుడికి కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి జొన్న గిరికి చెందిన రాజు రూ. 2 లక్షల 50 వేలు తీసుకొని మోసం చేశాడని గుడూరు పట్టణం కు చెందిన ప్రభాకర్ ఫిర్యాదు చేశారు.

5) ఆస్తులు తీసుకున్నారు. కాని అన్నం పెట్టకుండా కుమారుడు, చిన్న కోడలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం చేయాలని కర్నూలు, బాలాజీ నగర్ కు చెందిన బి.సి రామలింగం ఫిర్యాదు చేశారు.

6) కర్నూలు, బళ్ళారి చౌరస్తాలో ఉన్న టివిఎస్ క్రెడిట్ లో రూ. 2 లక్షల హ్యాండ్ లోన్ తీసుకున్నాను. మొత్తం 36 కంతులు కట్టాను. చివరి కంతు రూ. 7 వేల 5 వందలు ఎజెంట్ వంశీకృష్ణ కి ఇచ్చినా కూడా కట్టకుండా మోసం చేశాడని కర్నూలు , గనీగల్లీకి చెందిన షబ్బీర్ ఫిర్యాదు చేశారు.

7) మా నాన్న కు ఇద్దరు భార్యలు. చిన్న భార్య కుమారులైన మహేష్ ,రాజు, ప్రసాద్ లు కలిసి నా ఆస్తి ని కూడా ఆక్రమించుకోవాలని, దుర్భాషలాడి నా తల్లి ప్రమీల ను దారుణంగా కొట్టారని వారి పై చర్యలు తీసుకోవాలని క్రిష్ణగిరి మండలం, పులి చెర్ల గ్రామానికి చెందిన మధు ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ , సిఐ లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్





**పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్**

కర్నూలు క్రీడలు సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: కూటమి ప్రభుత్వం కు ప్రజల సుఖ సంతోషాలు ముఖ్యమని అందుకే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ అన్న ప్రశంస తెచ్చుకున్నదని వాణిజ్యం, పరిశ్రమలు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ సందర్భంగా పేర్కొన్నారు. సోమవారం ఉదయం కొత్తపేటలోని క్లస్టర్ 12 మంగలి వీధిలో మంత్రి టి. జి. భరత్ 15 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు విచారించి పెన్షన్ల పంపిణీ చేశారు. మంత్రి ప్రస్తుత ప్రభుత్వం ఏ విధంగాపని చేస్తున్నది అన్న విషయాలు వారిని ప్రశ్నించగా వారు మేము ఈ ప్రభుత్వంలో చాలా సంతోషంగా ఉన్నామన్న విషయం తెలియజేశారు. ఈ కూటమి ప్రభుత్వం ఒకటో తారీకు సెలవు దినమైనప్పుడు పెన్షన్ ను ఒక రోజు ముందుగానే అందజేస్తుందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వెయ్యి రూపాయల మొత్తాన్ని ఒకటేసారి పెంచి 4000 ఇస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అన్నిటిని అమలు చేసి సూపర్ హిట్ అన్న ప్రశంస తెచ్చుకుందని తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలు వారి వీధిలో ఉన్న సమస్యలను మంత్రి ముందుకు తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా వారు కరెంటు పోల్ లు పాతవి అయిపోయాయి అని,తీగలు క్రింద కుఉండి చాలా ఇబ్బంది కలిగిస్తున్నాయని వాటిని మార్చాలని కోరారు.మంత్రి సమాధానమిస్తూ కర్నూలు పట్టణంలో ఇప్పటివరకు 200 ఎలక్ట్రికల్ పోళ్లను మార్పించడం జరిగిందని ఇక్కడ కూడా మార్పు చేయిస్తానని, ఒక ప్రణాళిక ప్రకారం ఈ కార్యక్రమాన్ని త్వరలో చేపడతామని తెలిపారు. మురుగు కాలువలు నీటి ప్రవాహం సరిగా లేదని తెలుపగా కొత్తగా కాలువల నిర్మాణం మీ కోరిక పైనే నిర్మించడం జరిగిందని కొంతమంది కాలువ నీరు తమ ప్రాంతం గుండా వెళ్లడానికి ఇష్టపడడం లేనందున ఇటువంటి సమస్యలు వస్తున్నాయని వీటిని వెంటనే సరి చేస్తామని ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఒక చిన్నారి, కార్తికేయ ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఉత్తరం వ్రాసినది ఇంకా సొమ్ము రాలేదని వారు కోరగా మంత్రి వెంటనే ఫోన్ ద్వారా సంబంధిత అధికారికి తెలిపి ఆలస్యానికి కారణమైన విషయం కనుక్కోమని చెప్పారు. కొంతమంది మహిళలు టిడ్ కో గృహాలు ఇంకా కేటాయించలేదని గుర్తు చేయగా డిసెంబర్ నాటికి టిడ్ కో గృహాలు కేటాయించేలాగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఇంకా 20 సంవత్సరాలు రాష్ట్రంలో పరిపాలన చేయగలిగితే అద్భుతాలు సృష్టించబడతాయని, దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని మంత్రి టి.జి. భరత్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ మాట్లాడుతూ...ప్రజలు మంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ ,డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాల రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాల రైల్వే సమస్యలు పరిష్కరించండి

**దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజనల్ అధికారిణి సుధేష్ట సేన్ కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ లెటర్ అందజేత**

నంద్యాల ప్రతినిధి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: నంద్యాల రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలకు సంబంధించిన సమస్యలను అవసరమైన చర్య కోసం సోమవారం నంద్యాల రైల్వే స్టేషన్ లో జోనల్ రైల్వే యూజర్ కన్సల్టేటేవ్ కమిటీ మెంబర్ ఎ. వెంకటరంగయ్య గుంటూరు రైల్వే డి ఆర్ ఎం సుధేష్టసేన్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ లెటర్ అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరంగయ్య మాట్లాడుతూ నంద్యాల వద్ద ప్లాట్‌ఫారమ్‌లు 4 & 5 నిర్మాణం చేపట్టాలని, గతంలో మంజూరు చేయబడిన ప్లాట్‌ఫారమ్‌లు 4 & 5, ప్రణాళిక నుండి తొలగించబడినట్లు తెలుస్తోందని, ప్రస్తుతం, నంద్యాల-కర్నూలు, నంద్యాల-రేణిగుంట రైళ్లు రెండూ ఒకే ప్లాట్‌ఫారమ్‌పై నడపబడుతున్నాయని, రెండు రైళు ఒకే విధమైన ఆకృతులను కలిగి ఉండటం వలన ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యం, గందరగోళం ఏర్పడుతోందని, రైలు కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, ప్రయాణీకుల సజావుగా ప్రయాణించడానికి వీలుగా, నంద్యాల వద్ద జరుగుతున్న డబ్లింగ్ పనులలో భాగంగా ప్లాట్‌ఫారమ్‌లు 4 & 5 నిర్మాణాన్ని చేర్చాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభ్యర్థించారన్నారు. నంద్యాల నూనెపల్లి వద్ద రోడ్డు కింద వంతెన నిర్మాణం చేయాలని, ముందుగా మంజూరు చేసినప్పటికీ, నూనెపల్లి వద్ద రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మాణంలో ఎటువంటి పురోగతి లేదని, ఇది ప్రజల దీర్ఘకాల డిమాండ్‌గా కొనసాగుతోందన్నారు. ఈ ప్రాజెక్టును వీలైనంత త్వరగా వేగవంతం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. నంద్యాల రైల్వే స్టేషన్‌లో ఎస్కలేటర్ల ఏర్పాటు చేయాలని, పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీ, వృద్ధుల అవసరాల దృష్ట్యా, ప్రయాణీకుల సౌకర్యవంతమైన కదలికకు నంద్యాల స్టేషన్‌లో ఎస్కలేటర్ల ఏర్పాటు చాలా అవసరం అన్నారు. స్థిరమైన లైన్లు, కోచింగ్ స్టేషన్‌గా మార్పిడి చేయాలని, నంద్యాలలో రైళ్ల పార్కింగ్ కోసం స్థిరమైన లైన్లు నిర్మించాలని, స్టేషన్‌ను కోచింగ్ స్టేషన్‌గా అప్‌గ్రేడ్ చేయాలని, ప్రస్తుతం ఉన్న వస్తువుల సంబంధిత కార్యకలాపాలను నందిపల్లికి మార్చవచ్చు, తద్వారా నంద్యాల స్టేషన్‌లో రద్దీ తగ్గుతుందని, ప్రయాణీకులకు అనుకూలంగా ఉంటుందని వెంకటరంగయ్య అన్నారు. స్థానభ్రంశం చెందిన విక్రేతల కోసం వాణిజ్య సముదాయం నిర్మించాలని, స్టేషన్‌లోని దుకాణాల తొలగింపు ఫలితంగా చాలా మంది చిన్న వ్యాపారులు తమ జీవనోపాధిని కోల్పోయారని, దీనిని పరిష్కరించడానికి, ఎంపీ నిధులతో ఇక్కడ ఒక వాణిజ్య సముదాయాన్ని నిర్మించేందుకు అవకాశం కల్పించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరుకుంటున్నారని అన్నారు స్టేషన్ ప్రాంగణంలో సేవలను అందించడం ద్వారా ప్రభావితమైన విక్రేతలకు




పునరావాసం కల్పించడంతోపాటు ప్రయాణీకులకు మెరుగైన సేవలందించవచ్చు అని, నంద్యాల, పరిసర ప్రాంతాల ప్రజల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఈ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టడానికి మీరు జోక్యం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరుకుంటున్నారని వెంకటరంగయ్య ఎంపీ లెటర్ ద్వారా వివరించారు దీంతో గుంటూరు రైల్వే డీ ఆర్ ఎం స్పందిస్తూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా, ఎక్స్ లెటర్ మంజూరు అయింది, నంద్యాల రైల్వే స్టేషన్ లోని ట్రాన్స్ ఫోర్ట్ ప్లాట్ ఫారంను సమీపంలోని నందిపల్లె రైల్వే స్టేషన్ ను త్వరలో మార్పు చేస్తాం, నూనెపల్లి అండర్ రైల్వే ఫాస్ రోడ్డుకు భూసమస్య ఉంది, రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే నిర్మాణం చేస్తాం, ఆధునిక రైల్వే స్టేషన్ గా నంద్యాల రైల్వే స్టేషన్ ను తీర్చిదిడదేందుకు పనులు జరుగుతున్నాయని వెంకటరంగయ్యకు హామీ ఇచ్చారు.

# అభివృద్ధి, సంక్షేమకు కేరాఫ్ అడ్రస్ టీడీపీ ప్రభుత్వం

**దేశంలోనే టాఫ్ 3 లో సీఎం చంద్రబాబు ఉన్నారు**

**ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు, మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**





కొత్తపల్లి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కేరాఫ్ అడ్రస్ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వమేనని, దేశంలోనే టాఫ్ 3 లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలిచారని, ఆనాడు హైదరాబాద్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడంతో నేటికీ అక్కడి ప్రజలు సీఎం చంద్రబాబు గురించే మాట్లాడు కుంటున్నారని, చంద్రబాబు నాయకత్వంలో తాను ఎంపీగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం తూర్పు, పరమట ప్రాతకోట గ్రామాల్లో, మిద్తూరు మండలం కడుమూరు గ్రామాల్లో ఎంపీ నిధులతో నిర్మించిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభించి, అర్హులకు ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ఇప్పటికి ప్రజలు సిమెంట్ రోడ్లు, తాగునీటి కుళాయిలు, రక్షత మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంకులు, రైతులకు ఉపయోగపడే ఆయకట్టు రోడ్లు, చెక్ డ్యామ్ లు, కొత్త చెరువుల నిర్మాణం, ఎత్తిపోతల పథకాలు, సాగునీరు, తాగునీరు అందించిన అప్పటి ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి, తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని చెప్పడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మధ్యలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఏమీ అభివృద్ధి చేయలేదని, గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని నియోజకవర్గం ప్రజలే చెబుతున్నారన్నారు. ఆనాడు సీఎం చంద్రబాబు నాయకుడు హైదరాబాద్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారు కాబట్టే నేటికీ అక్కడి ప్రజలు చంద్రబాబును గుర్తుపెట్టుకొని ఆయన సేవలను కొనియాడుతున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. సీఎం చంద్రబాబును చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. రాష్ట్రం రైతులకు సాగునీరు అందిస్తూ పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కృషి చేస్తున్నారని, మహిళా పక్షపతిగా సీఎం చంద్రబాబు ఇంట్లో చదువుకుంటున్న విద్యార్థులందరికి తల్లికివందనం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, ఆర్ టీ సి లో స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణం, ఒంటరి మహిళా, వృద్ధులు, వితంతు, దివ్యాంగులు తదితర అర్హులైన వారందరికీ ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ ఆ కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మరో 30 ఏళ్లు రాష్ట్రం ఉమ్మడి ప్రభుత్వం కొనసాగేలా ప్రజలు దీవించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, పగిడ్యాల ఎం ఆర్ ఓ శివరాముడు, ఎం పి డి ఓ సుమిత్రమ్మ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ శివకుమార్, మిద్తూరు ఎం ఆర్ ఓ శ్రీనివాసులు, ఎం పి డి ఓ రామయ్య, ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ ఇగ్బాల్, ఈ ఓ ఆర్ డి సంజన్న, కడుమూరు సర్పంచ్ రత్నమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు రామసుబ్బారెడ్డి, భగీరథ రెడ్డి, సీతారామిరెడ్డి, స్వామిరెడ్డి, రైల్వే జోనల్ వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ మెంబర్ కురువ రమేష్, కె. శ్రీనివాసనాయకుడు, రామానాయకుడు, పైడిపాలెం నాగేశ్వరావు, నాగశేషులు, దశరథ రామిరెడ్డి, అల్లి ఉసెన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి పంటకు మద్దతు ధర ప్రకటించాలి

**సిపిఎం జిల్లా సహాయ కార్యదర్శి వీరశేఖర్**




దేవనకొండ సెప్టెంబర్ 01 యువతరం న్యూస్: ప్రభుత్వం ఉల్లి రైతుకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకోవాలని, మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా సహాయ కార్యదర్శి బి వీరశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో దేవనకొండ వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం ఇచ్చారు . ఈ సందర్భంగా బి వీరశేఖర్ మాట్లాడుతూ మండలంలో హంద్రీ పరివాహక ప్రాంతం మరియు బోరు బావుల కింద నల్ల రేగడి పొలాల్లోనూ విస్తారంగా ఉల్లి పంట ను సాగు చేశారని తీరా ఉల్లిపంట ను మార్కెట్ కు తీసుకెళ్తే చాలా అధ్వానంగా క్వింటంకు 400 రూపాయల తో కొనుగోలు చేస్తున్నారని ఈ పరిస్థితి రైతుకు తీవ్రంగా అన్యాయం చేస్తుంది అని పేర్కొన్నారు. కష్టం చేసి ఎకరాకు 60- 70 వేల పెట్టుబడులు పెట్టి మార్కెట్ కు తీసుకెళ్తే అరకోర రేటుతో వ్యాపారులు సరుకును కొనుగోలు చేస్తున్నరని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఉల్లి పండుతున్న ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వం క్వింటానికి 1200 రేటు ను నిర్ణయించిందని అయితే రైతుకు వస్తున్న పెట్టుబడులు ,పెడుతున్న పెట్టుబడులు దృష్ట్యా రైతును ప్రభుత్వం ఆదుకోవాలని ఈ మేరకు కింటం కు రెండు వేల రూపాయల రేటుగా నిర్ణయించాలని వారు పేర్కొన్నారు.ఉల్లి రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు ఈసుప్, మహేంద్ర, నాగేంద్ర ,రాయుడు, శ్రీనివాసులు, రంగన్న, వెంకటేశులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి



**ఎంపీటీసీ బాలరాజు**

కొత్తపల్లి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను విస్మరిస్తూ ప్రోటోకాల్ పాటించని అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని నందికుంట ఎంపీటీసీ బాలరాజు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ నెల సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి గ్రామ ఎంపీటీసీ నైన పిలువకుండా ఎటువంటి అర్హతలేని టీడీపీ నాయకులతో పంపిణీ చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రజా ప్రతినిధులంటే వెల్ఫేర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులకు విలువలేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఉండాలే గాని గ్రామ స్థాయి నాయకులకు ఏపని ఉంటుదని ప్రశ్నించారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఒరిస్సా పోర్టు నుంచి 2600 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు బయలుదేరింది

**ఈ నెల 3న జిల్లాకు చేరే అవకాశం**

**యూరియా గురించి రైతులు ఎవ్వరు ఆందోళన చెందరాదు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల బ్యూరో సెప్టెంబరు 1 యువతరం న్యూస్: ఒరిస్సా పోర్టు నుంచి 2600 మెట్రిక్ టన్నుల యూరియా నంద్యాల జిల్లాకు బయలుదేరిందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 3న బుధవారం సాయంత్రానికి యూరియా జిల్లాకు చేరే అవకాశం ఉందన్నారు. జిల్లాలో యూరియా గురించి రైతులు ఎవ్వరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. యూరియా వినియోగాన్ని కూడా అవసరం మేరకే రైతులు వినియోగించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డ్రైనేజీ పై ప్రత్యేక దృష్టి





వెల్దుర్తి సెప్టెంబర్ 1 యువతరం న్యూస్: మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో 12వ వార్డు నందు టిడిపి మండల కన్వీనర్ టి బలరాం గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమకాంత్ రెడ్డి లు సోమవారం పర్యటించారు. వార్డులోని పలు సమస్యలపై ఆరా తీశారు. వార్డు ప్రజలు డ్రైనేజీ సమస్య ను పరిష్కరించే దిశగా నూతన కాలువలను ఏర్పాటు చేయాలని కోరారు. సిసి రోడ్ల నిర్మాణాలను చేపట్టాలని తెలిపారు. పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాం కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలోనే కాలువ నిర్మాణ పనులు చేపట్టిన తర్వాతే సీసీ రోడ్ల నిర్మాణాలు చేపడతామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# జన హృదయ ప్రజా నేత





డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు నేలపై చెరిగిపోని వెలుగుల సంక్షేమ సంతకం దివంగత ముఖ్యమంత్రి జన హృదయ నేత పేదల పెన్నిధి నిస్వార్థ ప్రజా సంక్షేమ నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి/ సంక్షేమం అభివృద్ధి ఆయనకు రెండు కళ్ళు/ మీ సంక్షేమ పథకాలు జన హృదయాల్లో నేటికీ ఇంకా స్పందిస్తూనే ఉన్నాయి పచ్చని చెట్లులా ఆకాశంలో చందమామ వెలుగులా/ చల్లని చూపులో కోటి సూర్యుల కాంతితో పంచ కట్టులో పెద్దరికం హృందా తనం నిలువెత్తు తెలుగు తనం / మీ చిరునవ్వుల రూపం ఎందరికో పేదలకు దీపం/ సామాన్యులకు కంటి వెలుగు అందమైన మీరు చూపులలో వెన్నెల దరహాసం/ రాజకీయాల్లో నిజాయితీతో జన హృదయాల్లో మానవతా మాధుర్యం పంచి జనజీవన సుగంధం పరిమళ పవనాల్లో తేజోమయమైన మీ కీర్తి కిరీటం మెరుపుల తళ తళలలో తెలుగుతనం వికసిస్తోంది పువ్వు నవ్వులా నిరంతరం/ మానవతా హృదయ శిఖరం చిరునవ్వు పలకరింపులో జన హృదయాలు పులకరింపు/ రైతు సంక్షేమమే ఊపిరిగా రైతుల వ్యవసాయాన్ని లాభసాటి బాటలో నడిపించి రైతుబిడ్డగా పార్టీలకతీతంగా ప్రజాభిమానాన్ని పంచిన ని గర్వి సంక్షేమానికి దిక్సూచి మంచి వ్యక్తిత్వానికి చిరునామా/ప్రజాసేవలో నిబద్ధత అంకితభావం వంటి మంచి లక్షణాలతో సంక్షేమ పథకాలతో పేదల ఆరోగ్యానికి భరోసా మీ హస్తం జల యజ్ఞం ఉచిత విద్యుత్తు రైతు నేస్తం ఆరోగ్యశ్రీ వంటి జనరంజకమైన ఎన్నో ప్రజాప్రయోజనాలు కలిగిన పథకాలతో ప్రజలను అదుకున్న ఏకైక జననేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి/ రైతన్న కళ్ళల్లో చల్లని అమృతాన్ని చల్లావు హృదయానందంగా/ ప్రజల నాడి తెలిసిన ప్రజానేతవు ప్రజా వైద్యులుగా ప్రజల గుండెల్లో స్పందించిన పేదల ఆశాజ్యోతి పాదయాత్రలో రాజన్న విజయాత్ర తిరుగులేని సాహసం మీరు నడిచిన చోట కొత్త చిగురు వెలుగులు పూరి గుడిసెలో సంక్షేమ పథకాల కొత్త వసంతం/ పేదరికం లేని కొత్త సమాజం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించి పేద ప్రజల గుండెల్లో రక్షకుడిగా నిలిచావు/ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎదురులేని తిరుగులేని మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి/ మనసులో మంచి అనుకొన్నది చేయడమే మీ ఉన్నత వ్యక్తిత్వం భౌతికంగా దూరమై 14 సంవత్సరాలైనా జనం గుండెల్లో ముద్ర వేసుకున్న మీ పాలన జనం కళ్ళల్లో ఆనందం మెరుస్తూనే ఉంది / చిగురు వెలుగులో పేదల జీవన బృందావనం వెన్నెల్లో ఆనందం పూలు పూచినట్లు మీ రూపం కొత్త అనుబంధంతో ఇంకా జ్యోతి లావెలుగుతూనే ఉంది/ డాక్టర్ నల్లా నరసింహమూర్తి సీనియర్ తెలుగు లెక్చరర్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ఉభయ తెలుగు రాష్ట్రాల తెలుగు అధ్యాపక సంఘం ఉపాధ్యక్షులు శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAW A R A PETA, KURNOOL DIST-518002, A P . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.